అయూబ్ ఖవార్

# స్వర సమ్మేళనం

AYUB KHAWAR'S

# SYMPHONY

నీవన్నావు ఓ కవిత వ్రాయమని,
వాక్యాల సంకెళ్లతో రహస్యాన్ని బంధించమని!
కాని, బాధతో కప్పబడిన రహస్యం
దుఖంలో మునిగి,
ఉద్వేగంతో ఉక్కిరిబిక్కిరైనపుడు,
ఎవరికి తెలుసు
ఎన్ని అర్థాలను ప్రతిఫలిస్తుందో?

డాక్టర్ లంకా శివరామప్రసాద్
Dr. Lanka Siva Rama Prasad

# అయూబ్ ఖవార్ - స్వర సమేళనం

**(Ayub Khawar - Symphony)**

by

**Dr. Lanka Siva Rama Prasad**

December 2021

Copyright @ 2021

**Ayub Khawar**

Published by:

**Dr. Lanka Siva Rama Prasad**
**Srijana Lokam / Writer's Corner**
Prasanthi Hospital
Sivanagar, WARANGAL-506 002,
Telangana, INDIA
Mobile : 8897849442, 6305677926
Email: lankasrprasad@gmail.com
**www.anuvaadham.com**

Copies available at :

**All branches of Vishalandhra**

Price : ₹ **200 $ 5**

Cover Design & Post Script :

**Prakash Pula**

Printed at :

**Vasavi Printers**
J.P.N. Road, Warangal. Ph : 0870-2426364

# ప్రస్తావన

“మన రాకను ఊహించని వాళ్లను అనుకోకుండా కలిసినపుడు అనేక అద్భుతాలు జరుగుతాయి” అంటాడు మహమద్ మురాత్ ఇల్దాన్. అటువంటి అద్భుతం నవంబర్ 19లో నేను చైనాలోని షియాన్ (Xian) నగరంలో పెంటాసి–బి సోఫీఛెన్ వరల్డ్ పొయెట్రి ఫెస్టివల్‌కు అతిథిగా వెళ్లినపుడు జరిగింది. డాక్టర్ ఎపిటాసియో టొంగొహాన్ (పెన్‌పెన్–ఫిలిప్పీన్స్), సోఫియా చెన్ (చైనా), మారియో మిరాగ్లియా (ఇటలీ), అయుబ్ ఖవార్ (పాకిస్తాన్), నేను మంచి మిత్రులమైనాము. డాక్టర్ పెన్‌పెన్, మారియో మిరాగ్లియాలతో నాకు అంతకు ముందే పరిచయమున్నది. సోఫీచెన్ చైనా ఫెస్టివల్ స్పాన్సర్.

అయూబ్ ఖవార్, నేను హాయిగా నవ్వుతూ సోదరుల్లా కలిసి మెలిసి తిరుగుతుంటే అందరూ ఆశ్చర్యపోయారు. ఆ పరిచయంతో మారియో మిరాగ్లియా, అయుబ్ ఖవార్, నేను కలిసి "Trident" కవితా సంకలనాన్ని ఇంగ్లీషు, ఇటాలియన్, ఉర్దూ, తెలుగు భాషలలో ప్రేమ–యుద్ధం–శాంతి ముఖ్యాంశాలుగా ప్రచురించాము.

అయూబ్ ఖవార్ కవితలలో ఎన్నిక చేసిన 70 కవితలను స్వర సమ్మేళనం పేరిట తెలుగులోకి అనువాదం చేసాను. 2021 Golden Pen Award - Writers Corner బహుమతి గెలుచుకున్న కవితాసంపుటి ఇది.

తెలుగువారు బాగా ఇష్టపడే గజల్ల మాధుర్యం, ప్రేమ, విరహం, దుఃఖం, మృత్యువు భావాలు ఈ కవితలలో నిండి ఉండి పాఠకులను అలరిస్తాయి. తెలుగు సాహిత్యలోకం ఈ పుస్తకాన్ని ఆదరిస్తుందని గాఢంగా విశ్వసిస్తూ...

**– డాక్టర్ లంకా శివరామప్రసాద్**

# విషయసూచిక


1. మాతృమూర్తి ........ 7
2. దుఃఖరాత్రి ........ 9
3. జనన మరణాల మధ్య కావ్యం ........ 10
4. శస్త్రచికిత్స గదిలో కవిత ........ 11
5. ఓ నా శత్రువా! ........ 13
6. సంభావ్యత ........ 14
7. జగమొండి స్వప్నాలు ........ 15
8. స్వప్న హృదయం ........ 16
9. మాతృభూమి ........ 17
10. భయానక ఆకుపచ్చ నిద్ర ........ 18
11. అంత్యక్రియలు ........ 19
12. హెచ్చరిక ........ 21
13. ఇంకా తిరిగిరాని ఋతువు ........ 22
14. మాకో అద్దాన్ని ప్రసాదించు! ........ 24
15. ఏ దిశనుంచి వచ్చావు నీవు? ........ 26
16. నాకూ నా కవితకు మధ్య మరో కవిత ........ 27
17. ఒక పగటికల ........ 29
18. తెలిసినవి – తెలియనివి ........ 30
19. కర్టెన్ వెనుక ఉన్నదెవరు? ........ 31
20. లియాఖత్ బాగ్ ........ 34
21. సైకత బాష్పాలు ........ 35
22. అక్కడ ఉన్నది అవిశ్వాసుల కూటమి ........ 37
23. జీవితమా, నిన్నెలా శపించగలను? ........ 38
24. ఆలీ కుమారుడు – యా హుస్సేన్! ........ 39

## అంతరాత్మ స్వప్నం :

25. స్వర సమ్మేళనం ........................................................ 43
26. ఇక్కడే ఎక్కడో నా కవితను ఉంచాను ................................. 51
27. చిట్టచివరకు................................................................ 54
28. పూడ్చలేనిది ............................................................... 55
29. జ్ఞాపకాల బంధం.......................................................... 57
30. దెబ్బతిన్న నిరీక్షణ ........................................................ 59
31. ఎప్పుడు కనుగొన్నావు దీనిని? ........................................ 60
32. అటువంటి ఇల్లు ఒకటి ఉండేది.... ..................................... 62
33. కవి సమాధిలోకి ఎవరు దిగుతారు? ................................... 64
34. ఫైజ్ కవి జ్ఞాపకార్థం ..................................................... 65
35. అద్దాల గది ................................................................. 66
36. అహమద్ నదీమ్ ఖాష్మి కోసం......................................... 67
37. నేనింకా చేయాల్సిన పనులు చాలా ఉన్నాయి ........................ 68
38. నా కవిత నిన్ను లిఖిస్తుంది ............................................ 69
39. భయాందోళనలు ........................................................... 70
40. గతకాలపు జ్ఞాపకాలు .................................................... 71
41. కాస్త ఆలోచించు! ......................................................... 72
42. నిష్ఫల వాయువీచికా!..................................................... 73
43. నీరు–ధాన్యం లాంటిది ప్రేమ ............................................ 74
44. హలో!........................................................................ 76
45. ఒంటరితనం................................................................ 77
46. రెండు కాలాల కవిత........................................................ 78
47. అనుమతి..................................................................... 79
48. ఒప్పుకోలు ................................................................... 80
49. శుభాకాంక్షలు .............................................................. 81
50. ఎప్పుడు ప్రేమించావు? .................................................... 82
51. నీకు చెప్పాల్సి వచ్చింది ................................................... 84

52. అఖ్తర్ హుస్సేన్ జాఫ్రి కోసం-.......................................... 85
53. నస్రత్ ఫతె ఆలిఖాన్ కోసం- .......................................... 86
54. దిల్‌దార్ పెర్‌వెజ్ భట్టి కోసం- .......................................... 87
55. తహిరా నఖ్వి కోసం-.......................................... 88
56. విశ్రాంతి గృహం .......................................... 89
57. రెండవ ఆకాశం .......................................... 90
58. అద్దంతో సంభాషణ .......................................... 91
59. వర్ష ఋతువు నృత్యదృశ్యం.......................................... 92
60. రుదాలి .......................................... 93
61. సముద్రానికి, తీరానికి మధ్య .......................................... 94
62. నా ప్రియురాలి ఎదుట .......................................... 95
63. సాయంకాలానికి కొద్దిగా ముందు .......................................... 96
64. చంద్రుడి ప్రతిబింబం .......................................... 97
65. వెన్నెల నృత్యం.......................................... 100
66. నాలుగు రోజులు .......................................... 101
67. వృశ్చిక అరణ్యం.......................................... 103
68. నా నిష్క్రమణపై నా కవిత.......................................... 104
69. చెట్టు.......................................... 106
70. అనుమానాల కతీతంగా .......................................... 107

# 1. మాతృమూర్తి

అమ్మా!
నీ పాదాలకింద ధూళి
పైకెగసినపుడు
ఏదో ప్రతిధ్వనిస్తున్నది హృదయ శూన్యతలో
ఇప్పటివరకు నేను చూసినది, పంచుకున్నది
నీ నిశ్శబ్ద అధరాలపైనున్న కష్టాల గరళాన్ని.
రక్తమోడుస్తున్న నీ అరిపాదాలకిందనున్న భస్మాన్ని
నా కనులు చూసినప్పుడలా కానవస్తున్నదది.

పొలాల్లో యువత కోసిన పంట
నాకు తెలియదు ఎక్కడున్నదో!
కాని, నాకు గుర్తుకువస్తాయి నీ దుఃఖితనయనాలు
వాడిన పూల కథల్ని చెబుతూ.

అమ్మా
నీ జీవితకాలపు శ్రమకు
నీవు సంపాదించిన కూలీ ఎంత?
నీ సంతానమే కాదా!
శీతాకాలంలో ఎండుటాకుల్ని తగలబెడుతూ
మనం ఎందరో అల్పమనస్కులను
గొప్పవాళ్ల గోత్రాలను ముచ్చటించాము
నేనప్పుడు దర్శించాను
నీ వెలిగే కనులలో స్వప్న ప్రపంచాన్ని

తిరగళ్లమోతలు
సలుపుతున్న నీ చేతుల చురుకుపోట్లు
వినవచ్చేవి నీ ఆత్మ పాడిన పాటలా
ఆహ్! ఆ పాటను పోగొట్టుకున్నాం మనం!
నీవూ మౌనం వహించావు,
నా గుండెలో వెలితి అలాగే ఉండిపోయింది.

అమ్మా!
నా హృదయంలో ఇప్పటికీ నిలిచి ఉన్నది
వర్ణించ సాధ్యం కాని మాతృత్వపు ప్రకాశం!
నా హృదయం అడగాలనుకుంటున్నది
శ్రమతో గరుకుబారిన నీ హస్తాలు
నా వదనంపై మృదుస్పర్శనెలా ఇవ్వగలుగుతున్నవని?

అమ్మా!
ఈ కష్టకాలంలో ఎలా బతుకుతున్నావు నీవు?
ఏ ఎడారులలో నీ కన్నీటి ప్రవాహం ఇంకిపోతున్నది?
నీ వృద్ధాప్యపు నిశ్శబ్దం ఏ కొండలు గుట్టల మధ్య పయనిస్తున్నది?
మన గమ్యపు మల్లెలు ఏ క్రీనీడల కింద వాడిపోతున్నవి?

అమ్మా!
పెనుగాలికి తాళ్లు తెగిన పందిరిలా ఊగుతున్నది నీవేనా?
నేను నీ మాతృత్వపు ఛాయను, వెలుగు నుంచి చీకటి అగాధంలోకి దిగిపోతున్నా,-
-ప్రేమకు చిహ్నాలుగా హృదయాలమై ప్రశ్నిస్తాము మనం
ప్రభూ, ఎప్పుడు అంతిమతీర్పు దినం?'

*****

# 2. దుఃఖరాత్రి

ఏమీలేదు అక్కడ,
అద్దం, వెన్నెల, మధుపాత్ర, అన్నీ ఖాళీ...!
హృదయపు పేజీ పదాల పవిత్రతను కోల్పోయింది,
భ్రష్ట చక్రవర్తి సింహాసనంలా...
నా ఉనికి ఊగులాడుతున్నది కాలరేఖపై
అద్దం మారినది పశ్చాత్తాప ద్వారమై
నా ప్రతిబింబం అలిగినది అద్దంపై.

కాలపు ఒడిలో
నూతన ఉదయాలు కానరావు,
సాకీ ఆచూకీ లేదు,
దుఃఖపు వర్ణ ద్రవ్యం మాత్రం దోబూచులాడుతున్నది.

ఓ, భవిష్యత్ ప్రపంచపు వదనరూప ఉన్మత్త పవనమా!
సుధాంశుని నీలిఫలకం నుంచి దివ్య సందేశాలు దిగి రావాలిప్పుడు
కాని, అక్కడ నిశీధి నిశ్శబ్దంలో నిలిచి ఉన్నది కటిక చీకటి.

నా హస్తాల నుంచి జారిపోతున్న క్షణాలను చూడలేను,
ఆశ్చర్యపడుతున్న కనులను ఢీకొట్టే శూలాలను
ఆపలేను, శాశ్వత దుఃఖ మొక్కటే మిగిలింది.
ఆత్మ ప్రక్షాళనలో ఏమీ మిగల్లేదు
ఏ శిక్షా, ఏ బహుమతీ నన్ను చేరలేదు.
ఓ నా భవిష్యత్ కవితా! ఈ శిక్షింపబడిన
పదాలతో నీకు పోస్తున్నాను ఊపిరి నేను!

*****

# 3. జనన మరణాల మధ్య కావ్యం

ఓ జీవితమా!
చేతిలో వివేకమనే భిక్షాపాత్ర పట్టుకుని
కూర్చున్నాము మేము నీ గడపముందు...
కనులలో గులాబి సౌందర్య కుతూహల స్వప్నం
కాని, మా పెదాలలో యుగాలనాటి ఫిర్యాదుల కంపనం.

ఓ జీవితమా!
మేము కూర్చున్నాము నీ వాకిలి ముందు...
ఏ రాత్రి మాదో గుసగుసగా చెప్పు...
మేలైన మేలి ముసుగు లాంటి ఆ రాత్రిలో
చిరుగాలులు మా కలలను సాకారం చేయనీ!

ఓ జీవితమా!
కోరికల ఎడారిలోకి నీ స్పర్శానుభూతి పొందేందుకు ప్రయాణమే రోజున?
నా హృదయపు గుడారంలో నీ రూపకాంతులు
దీపాలుగా వెలిగిద్దామనుకుంటే కానరావు, వినరావు
నీ అడుగుల చప్పుడు, స్వరం, నీ ఉనికి, పరిమళాలు.

ఓ జీవితమా!
చూడు చూడు! మా అధరాల అంచుల వద్ద సాంత్వన వచనాలకై
తొణికిసలాడుతున్న ఆత్మలను
చూడుచూడు! మేము కూర్చుని ఉన్నాము నీ గుమ్మం ముందు
వివేకమనే భిక్షాపాత్రను చేతనిడుకుని....

*****

# 4. శస్త్రచికిత్స గదిలో కవిత
## (నా ప్రియ సతీమణి కొరకు)

ప్రభూ!
ఆ నయనాలు
సీతాకోకచిలుకల మృదువర్ణాలతో
నన్ను కౌగిలించుకున్నవి
అదృశ్యమైనవా ఎర్రటి క్షణాలలో,
నా కనులిప్పటి వరకు మేలుకొనలేదు విభ్రాంతితో...
నిర్లిప్తతా కాలం ఏ చతురతనుపయోగిస్తుందో
నా హృదయపు అగాధంలోకి ఘనీభవించిన మృత్యువాస్తవం దిగబడుతున్నది.
కనులు మూస్తే దృశ్యం మునిగిపోతుంది.
కనులు మునిగిపోతాయి సీతాకోకచిలుకల మృదువర్ణాలలో.

ప్రభూ!
ఆ నయనాలు
సీతాకోక చిలుకల మృదువర్ణాలతో
నిద్రిస్తూ ఉంటాయి ఆ ఎర్రటి క్షణాలలో,
కాని ఆ హృదయం మేలుకునే ఉండి ఉంటుంది.
దేనిలో అయితే నా హృదయసాగరం ఘోషిస్తుందో అది.
అధరాల అంచులపై మొలకలెత్తే స్పర్శల వెలుగు నిద్రిస్తున్నా
స్వప్నాలు మాత్రం మెలకువగానే ఉండి ఉంటాయి.
నాకు తెలుసు, నా హృదయస్పందన ఆమెకు వినబడుతుందని
కాని ఆమె ఇప్పుడు నిశ్శబ్దపు లోలోతుల్లోకి వెళ్లిపోయింది.
ఆఖరి సరిహద్దురేఖ దగ్గర గులాబీల మధ్య
చలనరహితమై ఉన్నాయామె చేతులు.

ప్రభూ!
ఎటువంటివీ ఉద్విగ్న క్షణాలు
నా హృదయాన్ని కోసి వేస్తున్నవి!
తమ పద్ధతిలో తాము
నా హృదయంలో దిగబడ్తున్నవి!

ప్రభూ!
ఆ నయనాలు
సీతాకోక చిలుకల మృదువర్ణ శోభితాలు
సాగరంలా ఘోషించే హృదయం
గులాబీపూల మధ్య చలనరహిత హస్తాలు,
స్పర్శతో వెలిగే బంగరు పెదాలు
నా హృదయస్పందనను వినే ఆమె వీనులు
పూలరేకుల సౌకుమార్య దేహం
ఇప్పుడు దివ్య సింహాసనపు నీడన ఉన్నది.
నీ లోకంలో నిలిచి ఉన్నది ప్రభూ!
భక్తులు ప్రేమికులు అరుదుగా కానవస్తారు.

*****

# 5. ఓ నా శత్రువా!

ఓ నా శత్రువా!
నిన్ను చేరుకునే మార్గం కానరాదు.
నా కనులు
హృదయపు బంజరు భూముల
గాఢ నిశ్శబ్దాలలో, కాల్చే ఎండలో,
తీవ్ర అలసటలో దాహంగొన్న ఆత్మకు
నీటి సముద్రం కొరకై వెదికేవి.
వాటి కోరికలను ఇష్టాల నీడలేని గోడలపై లిఖించేవి.

చీకటి రాత్రి పైకప్పులో ఏరుకునేవి స్వప్నాలను
ఎవరికీ తెలియని నీకు చెందిన నిద్రావస్థలలో...

ఓ నా శత్రువా!
నిన్ను చేరుకునే మార్గం కానరాదు
నా పిడికిలిలో దాగి ఉన్నది చీకటి
నీ పిడికిలిలో మెరుస్తున్నవి మిణుగురు పురుగులు
ఇప్పటి వరకు దాహార్తియై
నా గుండె వెదుకుతున్నది
నీటి సముద్రం కోసం;
అడుగుతున్నది దారిని
చూపించమని
శూన్యత నిండిన నీ నేత్రాలను
తన ఎడారిలో తానే మునిగేందుకు....

*****

## 6. సంభావ్యత

నా దీనస్థితిని చూడదలచుకుంటే,
నీ కనులలోంచి తొంగిచూడు;
యుగాలుగా మనం శ్వాసిస్తున్నాం,
కాలరహిత కటిక చీకటి మురికిని,
స్థల రహిత స్వప్నాలను....
మనం ఆ క్షణంలో బ్రతికేప్పుడే
అది మనల్ని వదిలి వెళ్లిపోతుంది
విశ్వాన్ని ఒంటరిగా విడిచిపెట్టి.

*****

# 7. జగమొండి స్వప్నాలు

కలలకు మొండి పట్టుదల-
కనుబొమల జ్వలించే వెంట్రుకల
గడలపైకెక్కి కూర్చుంటాయి.
నా హృదయపు పట్టులో ఇష్టాలు మాత్రమే ప్రచోదిస్తాయి.
భూగర్భంలో ఘోషిస్తాయి ఊహలూ, అసాధ్యాలూ...

నిద్రావంచనలో నేత్రాలు భయపడతాయి కాలపు అడవిపూల
భయంకర వర్ణాలను తలుచుకుని...
బయటపడాలని మెలకువగా ఉంటాయవి,
రాత్రి తలుపును త్వరగా తెరచుకుని...
కనురెప్పల వెంట్రుకల కొసన నిలబడి
ఒంటరితనం నుంచి దొంగచాటుగా బయటపడి
అసాధ్యాల పూలగుత్తిలో సంచరించాలనుకుంటాయి
ఈ స్వప్నాలు జగమొండివి.

*****

# 8. స్వప్న హృదయం

స్వప్న హృదయం తెలుపబడనీ...
ప్రేమమత్తులో మునిగి వణికే నేత్రాంచలాలలా,
మూసిన పుస్తకాలలో దాగిన గులాబీ వికాసంలా,
తొలిప్రేమ రుచిని చవిచూసిన అంగుళిల చివర్లలా.

స్వప్న హృదయం తెలుపబడనీ...
నేను చూస్తాను బహిర్గతం కాని యవ్వనపు మత్తును,
ఊపిరుల దారంలో కానవచ్చే ఆశ్చర్యపు గమ్మత్తును,
అమాయకపు అరమోడ్పు కనుల సందిగ్ధతను,
నమ్మకపు గులాబీ, మల్లెల పరిమళాలను....

స్వప్న హృదయం తెలుపబడనీ...
ఎదలో ముద్రింపబడింది ఉలుకూ పలుకూలేని చిరునవ్వు.
కంపించే నీ గులాబీ అధరాల వెలసినది,
ఉదయ సంధ్యలా చేరుకున్నది నా కనులను....

ఓ పలికే కనుల సౌందర్యమా, నీవు కవితాత్మవు.
కాలం లిఖించినది గతించిన అనేక ఘట్టాలను.
ప్రతి అధ్యాయపు గడపా అవాక్కై మూసిన కలగా మారినది
ఏ తలుపు తట్టిన అలికిడీ, ఏ శబ్దమూ
ఏ కదిలే పదమూ, ఏ వివేకమూ కానరాలేదు.
ఈ క్షణం నిష్క్రమించేలోపు స్వప్నం ఆవిష్కరించబడేనా?
అస్పష్టంగా కానవచ్చిన నీ చిరునవ్వుకు అర్థం తెలిసేనా?
ఇప్పుడు, పవిత్ర ప్రేమ పాపినైన నేను
ఈ గాయానికి చెల్లించాలి ఎటువంటి పరిహారం?

*****

# 9. మాతృభూమి

మాతృభూమీ, నీకు వందనం!
ఇదొక స్వప్నం!
నా అరమోడ్పు కనుల ముందున్న ఆకుపచ్చని కల!
నా హృదయపు అద్దపు అంచున, మేలుకున్న రాత్రుల సమూహాన
కనిపిస్తున్నది గులాబి ప్రతిబింబం,
అన్ని ఋతువుల మేళవింపుగా, నా హృదయసౌందర్యమై...

ఇదొక స్వప్నం!
నా రాత్రింబవళ్ల నాళాల్లో ప్రచోదించేదీ
స్వేచ్ఛా ఉదయకాంతులతో వెలిగేదీ
అది నా ఉనికికి ఆధారమైన స్వప్నం. నా కవితాత్మసారం;
కనబడ్తుంది అనవరతమూ నా కనుల ముందు
కదుల్తుంది నాతోపాటే పాము మెలికల దారులందు.
నేనాగినపుడు కానవస్తుంది పాలపుంతలా
నా సృజనాత్మక విశ్వాసపు కాంతిపుంజంగా,
పదాలు చెక్కే నా కలపు గౌరవతేజంగా,

ఓ సూర్యచంద్ర దీపాల ప్రభువా!
నా అరమోడ్పు కనులలో నేయబడిన స్వప్నం
ఈ అల్పజీవిత పథం; అన్ని ఋతువుల ఫలం.
ప్రభూ, నాకు ప్రసాదించు వయసును,
నేను వసంత ఋతువుకివ్వడానికి

ఆకురాలపు అరుపులు చేరనిదీ,
కరువు కాటకాల బారిన పడనిదీ
కేవలం శాంతి గులాబీ వికసించే
శాశ్వతంగా నిలిచిపోయే కాలాన్ని!

*****

# 10. భయానక ఆకుపచ్చ నిద్ర

దిశానిర్దేశం లేదక్కడ
ఇప్పుడు ప్రయాణం ఆకుపచ్చ నిద్రాస్వప్నంలోకి.
ఆందోళన పడుతున్న ఆత్మల మీదుగా,
నిష్క్రమణా దుశ్శకునాలు వ్యాపిస్తున్నపుడు
ఘనీభవించిన ఆ వాక్యాల దిగువన
జీవన పందిరిలో
వెలిగించిన దీపం
తరలిపోయింది తన వెలుగులోంచి...

ప్రకాశవంతంగా కనిపించడంలేదు ఉదయసంధ్య,
లంగరెత్తినది అదృష్ట తారా నౌక;
భూమ్యాకాశాలు కలిసినట్లు భావన.
జీవన గోపురంలో కలల ప్రతిధ్వనులు లేవు
ఇప్పుడు శాంతిపుష్పం వికసించాలి
మిగిలి ఉండేది మనం, నిష్క్రమణా ఘట్టం
ఎడారిలో సుడిగాలులు
కనుపాపలను కుంచింపచేస్తాయి

కానవస్తున్న ఆకాశమంతెత్తు వరకూ
పూలపరిమళాలు వ్యాపిస్తాయి
తెల్లవారే ముందుగానే,
గాఢ నిశీధిలో నిశ్శబ్దం తోడురాగా,
గొలుసుల శబ్దాలను గాలులు గుసగుసలాడతాయి,
పసుపుపచ్చని క్షణాల మధ్య, సమాధిపైన....
**(జైలులో భుట్టో–బెనజిర్‌ల ఆఖరి సమావేశం)**

*****

# 11. అంత్యక్రియలు
## (జుల్ఫికర్ ఆలి భుట్టో కోసం)

గవాక్షాల వెనుక గాలి మూయబడింది.
కనులలో కలలు ఖైదు చేయబడినాయి.
మెత్తని అడుగుల చప్పుడు
వేయబడినాయి దారిలో సంకెళ్లు
నిశ్శబ్దపు శాలువాలో కప్పబడినాయి భవనాలు, ఇళ్లు
వర్జింపబడిన ఒంటరితనంలో గత యుగాల ధూళి పోనంటున్నది
దీపపు నగ్న వెలుగు ముందర అద్దాలు స్నానం చేయిస్తున్నాయి,
వ్యర్థ సింహాసనాన్ని దుఃఖపు శాశ్వత ప్రతిబింబంతో;
ఇంకా అంత్యక్రియలు భుజానికెత్తుకోబడలేదు
దానిమ్మ రేకుల పరిమళాలు నిశ్చలమై గాలిని పిలుస్తున్నాయి.
పందిళ్లు ఖాళీగా ఉన్నాయి,
వేటాడే చోట సభికులు విగ్రహాల్లా నిలబడ్డారు
రాజకుమారులు దూరాన ఉన్నారు జింకపిల్లకు.

ఇంకా అంత్యక్రియలు భుజానికెత్తుకోబడలేదు.
రాత్రి గుప్పిటిలో దాగి వున్నది కిరీటం.
దారి వంపులు సమస్యాపూరణాలైనాయి.
తిరిగి వస్తాడనే ఆశను ఇంద్రజాలం ఖైదు చేసింది.

ఇంకా అంత్యక్రియలు భుజానికెత్తుకోబడలేదు.
రాజ భవనాల తలుపుల నోర్లు మూయబడినాయి
స్తంభాలు మౌనం పాటిస్తున్నాయి.
స్వర్ణయుగపు స్వప్నాలు తెరల వెనుక కీలుబొమ్మల్లా నిలబడే
చెలికత్తెల శీతల నయనాలకు కలలు కుట్టివేయబడినాయి.

వారసత్వం, పరంపర
కిరీటం, సింహాసనం
ఒంటరితనపు స్థితి, వైభవం
రాచరికం, మంత్రులు, అంగరక్షకులు,
గజసైన్యం పదాతిదళం అన్నీ వివేకం వెనుక పడి ఉన్నాయి.

చీకటి మాటు వేసిందెల్లడలా
విస్తృత శక్తులతో, నేలపైకి తన్నిన గౌరవాలతో
దాని అంగరక్షకుల నేత్రాలు శిలా నిర్మితాలు

నగరపు తలుపులు తాళం వేయబడినాయి బయటనుంచి,
ప్రతి వదనంలో ఒక విన్నపం, తాళాలు తీయమని
సామూహిక ప్రకటన
– “వినండి!
ప్రతి పౌరుడూ, ధనికుడు–పేదా
వినండి!
ఎవరైతే అరాచక నగరంలోకి ముందుగా అడుగిడతాడో
అతడే మన ప్రభువు”
ప్రతీహారి అసహనంతో ఎదురుచూస్తున్నాడు ఆజ్ఞలకోసం
అయితే
ఇంకా అంత్యక్రియలు భుజానికెత్తుకోబడలేదు.

*****

# 12. హెచ్చరిక

నీ కనులను జాగ్రత్తగా కాపాడుకో!
ఇంకా ఎన్నో ఉపద్రవాలు రానున్నాయి.
కలలింకా కదులుతున్నాయి నీ వెనక,
శీతలపు వణుకు గులాబీలను గాయపరచింది,
పదాల, అర్థాల సరిహద్దుల కావల....

నీ కనులను జాగ్రత్తగా కాపాడుకో!
వచ్చే ప్రతి క్షణమూ
అంతిమదినాన్ని దగ్గరకు తెస్తుంది

నీ కనులను జాగ్రత్తగా కాపాడుకో
ఎందుకంటే ఈ స్వప్నాలే జీవితపు ఆస్తిపాస్తులు.

*****

# 13. ఇంకా తిరిగిరాని ఋతువు

ఋతువు మరలి రాలేదింకా,
కొద్దికాలం ఎదురుచూడాలి మనం!
ఏదో ఒక నటనను వెదుక్కోవాలి
ఊపిరి పీల్చుకోవడం కోసం
విరిగిన స్వప్న కోరల నీడలో,
మన పాదాలకు బురద నిండిన పాదరక్షలు
చేతిలో జీవితకాలపు భిక్షాపాత్ర
తలపై దుఃఖపు శిఖి ఉన్న తలపాగా
విచారపు గోడకు ఒరిగి కూర్చోవాలి
ధూళి వస్త్రాలలో మన శరీరాన్ని కప్పి
వసంతాగమనం కోసం ఎదురుచూడాలి.
ఎవరికోసం కట్టామీ ఇంటిని,
మన ఉనికి శిథిలాలతో?
కొద్దికాలం ఎదురుచూడాలి మనం!

ఇళ్ల పైకప్పులపై, ఇంటి గుమ్మాల వద్ద
ఖాళీ వీధులలో, తచ్చాడుతున్నది ముసుగు కప్పిన నిశ్శబ్దం
చేతిలో చురకత్తితో;
విశిష్ట వేదికపై దారితప్పిన భవనం రక్షింపబడుతున్నది
దాని నీలి నేలమీద అసంఖ్యాక మంత్రులు
బానిసల్లా వరుసల్లో నిలబడి ఉన్నారు.
బోలు శిరస్సులను ఛాతీలపై ఉంచుకుని
తమ ప్రభువుకు విశ్వాసంగా నిశ్వసిస్తున్నారు
బిచ్చగాళ్లలా అపశృతులతో మాట్లాడుతూ
చావలేక, బతకలేక.

కాసేపు చూడు!
ఆ మహావేదికపై దృష్టి నిలుపు,
గాలిని ముడులతో కట్టివేసాయి
వృధా వృక్షాలు నగ్నశాఖలతో
శీతాకాలపు బంగారుటెండ శకలాలు
ఇళ్ల పైకప్పులపైకి విసిరివేయబడ్డాయి
నగరపు ఎత్తైన హర్మ్యాలపై
కాకులు, గద్దల కోసం
పూల వెలుగు నుంచి సాయంకాలపు నక్షత్ర ప్రకాశం వరకూ
ప్రేమించే హృదయపు వారసత్వపు ఆస్థిని తెచ్చారు శృంఖలాలతో

యూప్రటెస్, సిరియాఖైదీల్లా
ప్రభువు మంత్రుల ముందుకు;
కిటికీలను మూసి, మహా ద్వారాలకు తాళాలు వేసారు భటులు.
బాధా ఋతువు సంతాపవర్ణాలలో మునిగిపోయి
నిలబడింది నిశ్చలంగా!
ఆ కిటికీలు, మహాద్వారాల కావల
ప్రభుదర్శనం కోరుతూ ఉనికిని పూలతో అలంకరిస్తూ
కాళ్లను బంధించమని విన్నవిస్తూ
శృంఖలాబద్ధమై నిశ్చల నిశ్శబ్ద పవనం,
ఇప్పుడు స్వేచ్ఛ నిమ్మని అడుగుతున్నది
అయితే
ఆ మహిమగల ఋతువు వచ్చేందుకు
కావాలి ఇంకాస్త సమయం!

*****

# 14. మాకో అద్దాన్ని ప్రసాదించు!
## (స్వేచ్ఛాదినం నాడు)

ఈ రోజు
ఉదయపు పవిత్ర మంచు తెరలలో జన్మించినపుడు
కొరడాలు వణికిపోయాయి
చీకటి రెక్కలలో వెలుగు సవ్వడికి మేలుకున్నాయి దృశ్యాలు
నిష్క్రమించిన రాత్రి మధువు మత్తు
ఇనుప గొలుసు ముక్కల్లా విరిగిపోయింది
చీకటి గదుల లోతుల్లోంచి ఎవరో అంటున్నారు
– "నీ స్వంత అద్దం కోసం వెదుకు
నీవు మరచిపోయిన చోటున!"–
అయితే, అన్నీ తమను ఒంటరితనపు శాలువాలలో కప్పుకుని
నిశ్శబ్దంగా నిలబడి ఉన్నాయి విధి చేవ్రాలు కోసం.

ప్రభూ!
స్వేచ్ఛ ఉదయమై వికసించింది
సూర్యకాంతి పుష్పంలా;
దాని నీడలో మేం వికసించాము
మా స్వంత పరిమళాలలో
మరింత వికసించాలని ప్రయాణిస్తున్నాము ముందుకు
కాని ఎవరికి తెలుసు,
మా దేశపు మట్టినుంచి కదిలిన పాదాలు
మా చేతుల్లోంచి అద్దం జారిపోయి
బాధలోంచి వెళ్లి ముక్కలైనపుడు
మెలకువలోనే దాక్కున్నాయి కళ్లు...

అందరూ నిశ్శబ్దంగా నిలబడి ఉన్నారు
భారంగా ఊపిరి పీలుస్తూ...
పరమాత్మ పవిత్ర గ్రంథపు సత్యం
అంత సులభంగా తెలుపబడలేదు.

పవిత్ర దేశపు ప్రభూ!
మాకో అద్దాన్ని ప్రసాదించు
దానిని మా ముందుంచుకుని
నీ మహత్వపు సకల వర్ణాలను తిలకిస్తాము.
మాకో అద్భుత ప్రభాతాన్నిమ్ము,
చీకటి రెక్కలలో నుంచీ స్వప్నాలను ఏరుకునేందుకు;
ఉదయం తన కనుబొమలను పైకెత్తినపుడు
ఈ నేల సూర్యకాంతిపూల మైదానంగా మారుతుంది.

*****

# 15. ఏ దిశనుంచి వచ్చావు నీవు?

ఏ దిశ నుంచి ఇక్కడకు వచ్చావో
నీకు తెలీదు
ఎంత బ్రతిమలాడాను హృదయాన్ని
శిరస్సును మధువు, గులాబీల వేపు వంచమని,
ఎంత యుద్ధం చేసాను హృదయపు చీకటిగదిలో
ఒక రక్తపు చుక్కను వెలిగించమని;
ప్రేమ రాహిత్యపు వీధిలో ఋతువుల అలంకరణలు
నీరు నిండిన కళ్లముందు కదుల్తుండగా,
వదిలేసాను దుఃఖపు శాలువాను,
ఋతుశోభను తిలకించేందుకు వదిలేసాను భూమిపై ఉనికిని.

ఓ వృధా పవనమా!
చిరిగిన దుస్తులతో ఉన్న నా ప్రేమతో నీవూ ప్రయాణించు ఇప్పుడు!
నీ కాళ్లకూ లేవు సుగంధ మంజీరాలు.
చేతులకు సంబక్ మురుగులూ లేవు
నీ శిరస్సుపై మేఘపు శాలువా లేదు
ఏ ప్రేమగీతమూ సరిపోల్చరాదు.

ఎడారి నుంచి వచ్చావు
చిరుగుల వస్త్రాలు ధరించి?
ఎందుకు నా కలల లోకంలో అడుగుబెట్టావు?

*****

# 16. నాకూ నా కవితకు మధ్య మరో కవిత

పసుపుపచ్చ ప్రభాతవేళ
ఆకుపచ్చని నిద్ర నుంచి లేద్దామనుకున్నాను
కలల కలశాన్ని సూర్యుడి గుమ్మం ముందుంచేందుకు;
తెల్లవారింది.
ధైర్యాన్ని కూడగట్టుకుని లేచాను మంచంమ్మీద నుంచి
పగటి శిలను లాగి సాయంకాలంపైన ఉంచేందుకు;
లంచ్‌బాక్స్ నింపి బయల్దేరాను ఆశగా
సగంసగం చేసి మిగిల్చిన పనులను పూర్తి చేద్దామని
గుమ్మం దాటగానే నా దారి మారింది వేరే వేపుకు

ఆలోచనా నయనాల చూపు
మధ్యాహ్నపు ఒంటరితనంలో దారితప్పింది
ఖాళీ వీధుల్లో, చౌరస్తాలలో
నిశ్శబ్దం కమ్ముకున్న దరిద్రపు కొంపలలో
పదునైన, గరుకు అంచులున్న ఇటుకలు
తమను తాము పిండుకుని, అన్నిదిక్కులా
అసాధ్యపు వెలుగులో తళతళలాడుతున్నాయి
నల్లటి క్షణాలు ఆపాదమస్తకం
పేరులేని భయంతో సంకెళ్లు వేసాయి హృదయానికి,
దారి అదృశ్యమయ్యింది దానంతట అదే.
నేను వేరోచోటకు వెళ్లాను, ఆలోచనలు మరోచోటుకు.

తారలు లేని సాయంకాలం, అన్నిదిక్కులా
చీకట్ల గుంపుతో బెదిరించబడి
జొరబడింది నా హృదయపు పందిరిలోకి

బల్లేలు, చురకత్తులు, కత్తులు, డాలులు
విసరబడ్తున్నాయి కంటిచూపుల నుంచి
కటిక చీకటిలో కదుల్తున్న తీవ్ర పవనంలా-
ఒక చేయి మరొక చేతిని స్పృశించలేదు
నేను నన్నే భయపెడ్తున్నాను.
హృదయ స్పందన గుండె నుంచి విడివడి
గడ్డకట్టిన రక్తపు చుక్కగా మారింది.
ఆ ఘనీభవించిన చీకటిలో చెల్లాచెదురైనాయి
బాధల దారానికి కూర్చిన పదవల్లరులు.
నేనెక్కడికో వెళ్తాను
కవితా వాక్యాలు మరెక్కడికో వెళ్తాయి దారితప్పి.

నాకూ నా కవితకూ మధ్య మునిగిపోతున్నది
పగలూ రాత్రుల ఒంటరితనం చిత్తడినేలలో
విరహపు వృక్ష పరిమళాలకు దారి దొరకక
నా ఛాతీ వంపులలోంచి ప్రవేశిస్తున్నాయి.

ఒక నిశ్వాసం, ఒక ఉచ్ఛ్వాసం ఈ శ్వాసా హారంలో,
బాధల గాలుల సుగంధ పరిమళాలు
ఒంటరితనపు మంచుబిందువుల నలంకరిస్తున్నాయి
కనురెప్పల వెంద్రుకలకు వేలాడుతూ
బంగరు ఉదయపు శిలను తాకుతాయి.
కిటికీగుండా ఆకుపచ్చని నిద్రలో ఉన్న శరీరంపై వాలుతాయి.
నేనటువేపు దొర్లుతాను.
నా కవిత దొర్లిపోతుంది ఎక్కడకో!...

*****

# 17. ఒక పగటికల

ఎడారిలో ఓదారి
పూలు పరచినబాట
మాకోసం వేచి చూస్తున్నది
మేము సుదూరం నుంచి వచ్చాము
ఒక స్వప్నంలో నిమగ్నమై
చేతిలో చేయి వేసుకుని
అద్దంపైన సుగంధం కదిలినట్లు
చిరుగాలులు వేగంగా వెళ్లినట్లు
పూలలోయలోకి....

కాని, ఓ ప్రియతమా!
కాలపు సుడి నుంచి వెనక్కి వచ్చే వీలు లేదు
ఇక్కడ మొగ్గలకు విచ్చుకునే హక్కులేదు
బాధాతప్త కాలపు ఎడారిలో...

*****

# 18. తెలిసినవి - తెలియనివి

ఓహ్! ఈ భూనివాసులెవరైనా చెప్పగలరా
పట్టుబడిన తీవ్రవాదులెక్కడున్నారో?
వాళ్లు అధికారులకు ఏం చెప్పారో తెలియదు,
ఏవన్నా ఋజువులున్నాయో లేదో మనకు చెప్పరు

ఎవరు వీరిని ఆత్మహత్యాదాడులకు పాల్పడేలా ప్రోత్సహిస్తున్నది?
ఎందుకు వీళ్లు చిన్నా పెద్దా పసిపాపల కలలను ధ్వంసిస్తున్నారు?
మృత్యువును సృజించి వాళ్లూ చస్తున్నారెందుకు?
హృదయానికి బదులు ఎటువంటి శిలలనుంచుకున్నారు వీళ్లు?

ఎవరు వారిని పెంచి పోషించింది?
వాళ్ల తల్లిదండ్రులెవరు?
ఈ దేశంలోని ఏ న్యాయస్థానమైనా
ఇబిన్–ఎ–జ్యాద్, షిమర్‌ల వారసులను కనుక్కున్నదా?

ఈ శతాబ్దపు సూర్యుడు వాళ్లను చూసాడా, లేదా!
లేకుంటే, వాళ్లు అనామకులై ఉండిపోతారా,
వాళ్లను దాచిన అజ్ఞాత ప్రదేశంలా?

**(ఇబిన్–ఎ–జ్యాద్, షిమర్‌లు కబలా యుద్ధంలో**
**ఆలీతో యుద్ధం చేసినవాళ్లు).**

*****

# 19. కర్టెన్ వెనుక ఉన్నదెవరు?
## (1977-1988 కాలపు రాజకీయ నేపథ్యం)

అడవిలోని పొదల పాలిపోయిన శాఖలపైన
ఆకురాలు కాలపు నిద్ర అధికమవుతున్నది,
రెక్కలు కత్తిరించబడిన చిన్ని పిట్టలు కిచకిచలాడుతూ
ధూళిలో కలిసిన పాటల సుగంధాన్ని వెదుకుతున్నవి
వాటి గూళ్లు గడ్డిపోచలై చెల్లాచెదురయ్యాయి.

సింహాలు తిరుగుతున్నాయి వీధుల్లో, చౌరాస్తాలలో
పగటిపూట, చీకటి శాలువా కప్పిన రాత్రిళ్లలో...
అవి లేడిపిల్లలను తమ కాళ్లమధ్య నొక్కి ఊపిరినాపుతున్నవి
ఏనుగులు చిత్తడినేల మడుగుల్లో
తమ పనుల నల్లదనాన్ని కడుగుతున్నవి
నక్కలు గుంపులు గుంపులుగా కలల్లోంచి బయటకు వస్తున్నాయి.
ద్రాక్షపళ్ల గుత్తుల పరిమళాలు
గుండ్రటి బల్లలపై వడ్డించిన వంటకాల వాసనలను ఆఘ్రాణిస్తున్నాయి.

నిప్పులు కురిసే కళ్లతో చిరుతపులులు ఆఫీసుల్ని చుట్టుముట్టి
అధికార గర్వ దీపాల్ని వెలిగిస్తున్నాయి
బూడిదరంగు శునకాలు వాటిని రక్షిస్తూ అప్రమత్తంగా ఉన్నాయి.

నగరంలోని ముఖ్య ప్రదేశాల వద్ద
నక్కలు గుంపులుగా గుమికూడి ఉన్నాయి
వాటికి ఎవరెవరో తెలుసు
కన్నుగీటిన మరుక్షణం
మీదపడి ముక్కలుగా కొరికేస్తాయి

రెక్కలు కత్తిరించబడిన పిట్టలు గాయపడి
పోతున్నాయి కాళ్లీడ్చుకుంటూ... నినాదాలు చేస్తూ-
"చెప్పండి, చెప్పండి, ఆ రహస్యం!'
కోతులనాడించేవాడు అంటున్నాడు
'కొన్నాళ్లు వేచిచూడు, నీకే తెలుస్తుంది రహస్యం'
కాలవృక్షపు తొర్రలోంచి
వడ్రంగి పిట్టలెగిరాయి రెక్కలు రెపరెపలాడిస్తూ
'చూడండి! కర్టెన్ వెనక ఎవరున్నారో!'
ఎవరున్నారు గుడ్డివాళ్ల వెనుక?
ఎవరున్నారు అంధుల వెనుక?
ఎవరు చూడగలరు, ఎవరు అర్థం చేసుకోగలరు?
సర్కస్‌లో కళాకారులెందుకు తెరలు వేసి ఉంచారు.
ఎందుకు వేలాదిగా రెక్కలు తెగిన పక్షులున్నాయి మౌనంగా?
ఎందుకవి ఒకేరీతి వదనాలతో చూస్తున్నాయి అంధులవేపు విచారంగా?
వాటికెలా తెలుస్తుంది గుడ్డివాళ్ల వెనక ఎవరున్నారో!
అంధుల వెనక ఎవరు చూస్తున్నారో?
వారికి తెలిసిందల్లా దేహరహిత నిశ్శబ్దం
అడవి నుంచి కోట వరకు వ్యాపించి ఉందని!
నల్లనత్వం గుండా పోతూ అది కసురుకుంటుంది.
చీకటి పొదల, ముళ్లతో చిక్కుబడి
ధూళిలో కలిసిపోయిన స్వర సుగంధాన్ని ఆశిస్తుంది.
ఏదో ఒక రోజున
ఈ గాయపడిన పక్షులు తీసుకురాబడతాయి
ఈలలు, సైరన్ల ధ్వనుల వస్త్రాలు కప్పబడి...

ప్రభూ!
ఇది ఆ దృశ్యం
ఇంతవరకు వర్ణించబడలేదు
పూర్తి సత్యం పుస్తకాలలో తెలుపబడలేదు
ఇది బంగరు, ఆకుపచ్చ పాటల మిశ్రితం
కటిక చీకటి పగలురాత్రుళ్లు
పదకొండేళ్లుగా ఊబిలో దిగబడ్డ దృశ్యం
నా కనుల పాత్రలలో కలపబడి
నగరపు గోడల ప్రతిరంధ్రంపై పూత పూయబడినాయి.

ప్రభూ!
నాకు కావాలి నీవు పంపిన ఓ మబ్బుతునక,
నా నీళ్లు నిండిన కనులను తుడుచుకునేందుకు
హృదయపూర్వకంగా దుఃఖించేందుకు
నా కాలపు చరిత్ర ఫలకంపై.

*****

# 20. లియాఖత్ బాగ్

## (బెనజిర్ భుట్టో కోసం)

రక్తం గడ్డకట్టనివ్వవద్దు
నాలుక కొనలపైకి మాటను రానివ్వరాదు
కనులార్ప వద్దు
కన్నీళ్లను కార్చరాదు
అన్నిటినీ పోగుచేసి, సూర్యోదయం కాకముందే
మరణ స్థలాన్ని కడిగేయాలి
ఒక్క ఋజువూ దొరకరాదు.

ఇక్కడ ఆచారం ఇది
రాజులకు, రాకుమారులకు
పోస్ట్-మార్టం చేయ వీలులేదు
తూర్పు కూతురి కనులను మూసివేయి
హంతకుడి ఋజువులున్నవి
నిశ్చలమైన కంటిగుడ్డుపై
పెదాలు, వాడిపోయిన మొగ్గలు
వాటిని గట్టిగా నొక్కి మూసివేయి
వాటి నిశ్శబ్దపు కొనల వద్ద
హంతకుడి గడ్డకట్టిన రూపం ఉన్నది.

బుల్లెట్ల గాయాలను పరిరక్షించే ఆచారాలు
ఉరికంబాలకు వేళ్లాడుతూ కౌగిలించుకుంటున్నాయి ప్రశాంతతలో
ఇప్పుడు ఈ రెండిటినీ చెప్పని చరిత్ర చీకటి మాళిగల్లోకి నెట్టివేయాలి.
పేరాశ పోగుచేస్తుంది అబద్ధాల్ని,
నిజాలు వీధుల్లో కొరడా దెబ్బలు తింటుంటాయి.
సందుగొందుల్లో, రహదారుల్లో...
వాళ్లు రాజ్యాంగంలో మార్పులు, చేరికలు చేరుస్తారు
వెంటనే ఎన్నికలు నిర్వహించేందుకు....

*****

# 21. సైకత బాష్పాలు

సుడిగాలులు నృత్యం చేస్తూ,
ఉక్కబోత పొరలలో కప్పబడి,
నాట్యపు మత్తులో ఊగుతున్నాయి.
ప్రతిరోజూ గొర్రెల గుంపు
ఎండకు మండుతున్న మైదానాలలో
చిన్ని చిన్ని ముళ్లపొదల
ఉప్పునీటి నీడలలో
ఒకదానిపై ఒకటి పడుతుంటాయి
ఊపిరి పీల్చుకునేందుకో కారణం వెదుకుతూ.

గొర్రెల కాపరులు
పొడిబారిన కళ్లు
రంగుమారిన ముఖాలు
ఖాళీ ఆకలి కడుపులతో
కాలుతున్న ఇసుకను కట్టుకుంటారు పాదాలకు.

పగలల్లా
వాళ్ల చేతుల ఎముకల కింద
వాలిపోతున్న కళ్లతో
అల్లంత దూరాన
ఎడారి ఉపరితలం మీద
వాళ్లు చూస్తారు ఎండమావుల సమావేశాన్ని-

సూర్యుడు
వాళ్ల దాహాన్ని మరింత ఎక్కువ చేస్తూ
నెమ్మదిగా మలుపు తిరుగుతాడు
సింధు బురదలో మునిగిపోతూ
నిద్రకోసం చచ్చేంత ఆరాటపడుతూ
దాహార్తితో వణుకుతున్న అలలలో-

మరి, పేదవాళ్లు ఎక్కడికి పోగలరు?
వాళ్లు శోకిస్తున్నపుడు
ఇసుక రేణువులు రాలుతున్నాయి కన్నీళకు బదులు.

*****

# 22. అక్కడ ఉన్నది అవిశ్వాసుల కూటమి

భూమికి దాహం లేదు
ఏనాడూ నేల కలవరించలేదు ఇంత దాహంతో!
కాని, విశాలమైన భూముల్ని కబ్జా చేస్తూ
పట్వారీ కార్యాలయాల్లో తిరుగుతుంటారే,
వీళ్ల భూదాహానికి అంతులేదు,
చివరకు వాళ్ల రక్తసంబంధీకుల రక్తాన్నైనా తాగేస్తారు.

రాజ్యాల చదరంగపు బల్లమీద
బంట్లూ, శకటాలు, ఏనుగులూ, రాజులూ, రాణులూ
ఒకరికొకరు ఎదురుగా నిలబడి
ఎత్తుకు పైఎత్తులు వేస్తుంటారు
చేతులు రక్తసిక్తమవుతుండగా–

హృదయంపై చిందిన రక్తాన్ని తాగుతూ
భూమికి దాహం ఎక్కువై కోరుకుంటుంది నీటిని.
బాధతో నింగి ఉరిమి గర్జిస్తుంది
కొండశిఖరాలపై మంచు కరిగి నదుల్లో నీరై,
దేవుని ఆగ్రహంలా వరదలై పారుతుంది.

జలప్రళయంలో మునిగిన దేశాలు దీనికి సాక్ష్యం కాదా?
అయినా, మనం నమ్మమెందుకు?
కలీమా చదువుతాం, దేవుడిని నమ్ముతాం
ఎందుకు వరదలు మనల్ని ముంచుతున్నాయో తెలియదా
మన మధ్య ఉన్నది అవిశ్వాసుల కూటమి!

*****

# 23. జీవితమా, నిన్నెలా శపించగలను?

జీవితమా, నిన్ను శపిస్తున్నాను,
అలసిపోయిన వృద్ధ అంధ గబ్బిలంలా!
ఎందుకు నీవు నా కంటిలో గుచ్చుతున్నావు నీ గోళ్లతో?
పగలల్లా నా స్వప్న కంకాళాల్ని చప్పరిస్తూంటావు,
నన్నెందుకు ఒంటరిగా వదిలిపోవు?
గొప్ప వేటగాడిలా రాత్రి రాగానే
నీవాడి గోళ్లతో నన్ను గుచ్చిగుచ్చి ఆపుతావు
చంద్రుడిలోని మృగతృష్ణ మజిలీ దగ్గర
స్వప్నాల దారం వడుకుతున్న వృద్ధురాలి వద్దకు
నన్ను వెళ్లనీకుండా!

స్వప్నాల నిద్ర కలబోతలో,
నీవు కొన్ని క్షణాలను తస్కరిస్తావు,
వదిలేసిన ఖాళీ ఇళ్లలో మునిగిపోయినవాటిని...

తెల్లారేవరకూ, తమ ఉనికిని ముద్రవేస్తాయి
నీ అలసట ఎరుగని కనుపాపలు!
పగలంతా పట్టుకుంటావు
హృదయంలేని అపరిపక్వ అర్థం స్వప్నాలను,
నిన్ను శపిస్తున్నాను, జీవితమా!

*****

# 24. ఆలీ కుమారుడు - యా హుస్సేన్!

యా హుస్సేన్!
ఆలీ కుమారుడా!
యా సయ్యెదీ!
ఎప్పుడీ శాశ్వత కర్బాలా అంతమయ్యేను?
ఉన్మత్తంగా కంపిస్తున్న సైకత రేణువులు,-
ఇసుకదిబ్బల నుంచి
రక్తమింకా స్రవిస్తూనే ఉన్నది.
విరిగిన శాఖలలో తెగిపడిన తలలవిగో
కర్బాలా కేకలను వినకుండా గాలి
పొదలలో దాగి కప్పుకుంటున్నది ఆకులను, శాఖలను;
మా రోజుల్లో దాక్కోలేదు
జియాద్ కుమారుడు, షిమర్ పుత్రుడూ!
ఆత్మహత్యా దుస్తులు ధరిస్తారు.
స్వర్గం, స్వర్గలోకపు సుందరీమణుల కొరకు
వాళ్లు గుర్తుచేస్తున్నారు కర్బాలా జ్ఞాపకాల్ని-

ఈ పదిహేనవ హిజ్రి శతాబ్దంలో
ఈ కుఫి, ఖరాజిలు
అబ్రహాం, సంతతికి శత్రువులు-
మానవ రక్తదాహంతో
చల్లబడతాయి వాళ్ల గుండెలు.
జీవితం, మరణానంతర జీవనం
ప్రతి ఆత్మ ప్రమాదంలో పడింది.
ఈ ప్రపంచంలో స్వేచ్ఛగా జీవించే హక్కుకై

ఈ వింత అనాగరికులు, హృదయంలేని ఉన్మత్త హంతకులు,
వాళ్లు మరణిస్తారు అమాయక పసిపాపలను చంపేముందు
చిన్నా, పెద్దా, ఆడా, మగా ప్రజల్ని
తమ చుట్టూ కప్పుకున్న లోహపు కవచ శకలాలతో–
నరకంలోకి గెంతి
రహదారులూ, వీధులూ, బజారులూ, కూడళ్లు,
పూజామందిరాల్ని బలిపీఠాలుగా మారుస్తారు.

మన కళ్లతో చూడలేము తగలబడ్తున్న శిబిరాలను,
అవి చరిత్ర అద్దంలో కనబడ్తాయి
కర్బాలా రోజు రాత్రి
సహచరులు, పసిపాపల మాట పెగలని కేకలు,
అశ్రువులు ఆగిపోయినా మిగిలే ఉంది దుఃఖం.
మన గుండె లోలోతుల్లో.
ఏళ్లు గడిచాయి, మన ఆత్మలలో అగ్ని మండుతూనే ఉన్నది
కర్బాలా రాత్రి మనలో ఉన్నదింకా భారంగానే.

శతాబ్దాలు గడిచినాయి,
ఈ పొడిగించబడిన కర్బాలా అంతం కాదా?
ఎప్పుడు ఆర్పివేస్తుందో
యజిదియత్ అగ్నిని హుస్సెనియత్?

*****

# అంతరాత్మ స్వప్నం

# 25. స్వర సమ్మేళనం

అందమైన అతిథులు వచ్చారు హొయలులొలికిస్తూ
ప్రఖ్యాత దక్షిణాసియా చరిత్రకారులు,
కథకులు, సంగీత విద్వాంసులు, గౌరవనీయులైన
సాహితీమూర్తులు, విమర్శకులు,
విశ్వ విఖ్యాత గాయకులు, సంగీతకారులు,
సంగీత సంస్థల ప్రతినిధులు,
చిత్రకారులు, శిల్పులు, లలితకళా స్రష్ఠలు,
రాజకీయనాయకులు, ఎలక్ట్రానిక్ మీడియా,
ఫిల్మ్ టెక్నిషియన్లు, యూరప్, అమెరికా,
మధ్య ఆసియా, మూడవ ప్రపంచదేశాల రాయబారులు,
కవిత్వాభిమానులు, సంగీత రసజ్ఞులు విచ్చేసారక్కడకు.

వారికెదురుగా వేదికపైన వాద్యబృందం
సముచిత స్థానాల్లో, వివిధ భంగిమలలో,
ఈ అద్భుత దృశ్యాన్ని వీక్షిస్తున్నాను నేను–
వివిధ కెమెరా లెన్స్ కళ్లతో
అందరు కళాకారులూ కనిపిస్తున్నారు
నమ్మశక్యం కాని చతురత గలవారిగా
అపురూపమైన ఆనందాన్ని వెలువరిస్తూన్న
వారి వదనాలు ఒక మార్మిక ప్రకాశంతో వెలుగుతున్నాయి
పట్టుదల, అభిమానం కొట్టవచ్చినట్లు కానవస్తున్నాయి.

నేపథ్యంలో డిజైనర్లు కూర్చిన చిత్రచయనిక
క్యూబిజం, బ్రిచ్‌స్ట్రాక్ట్ రీతులతో
గ్రేట్‌మాస్టర్స్ సృజనలకు అనుకరణలు
భయంకరమైన వార్తావిశేషాలు, ఎండిన మాంసఖండాలు,

రక్తం, తగలబడిన భవనాలు, కాలిన అస్థిపంజరాలు,
విస్మయావస్థలో ఉన్న అమాయక నయనాలు.

ఇది ఎత్తైన శిఖరంపై ఉన్న చదునైన నేల–
మహా పర్వతశ్రేణికి,
ఒకపక్కనున్న మైదానంలో తెల్లటి భవనం
దాని ముందు వేదిక.
అతిథులు ముచ్చటించుకుంటున్నారు మంద్రంగా.
సగం సగం వాక్యాలు, చతురోక్తులు, నవ్వులు హాయిగా,
అతిథులను ఆహ్వానిస్తూ అన్నాడతడు–

–"లేడీస్ అండ్ జెంటిల్‌మన్!
సూర్యాస్తమయమవుతున్నది సుదూర పర్వతాల వెనుక
చీకటి పడబోతున్నదిప్పుడు
వచ్చిన అతిథులకు స్వాగతం!
దయచేసి నిశ్శబ్దాన్ని పాటించగలరు
ఈ స్వర సమ్మేళనం కోరుతున్నది మీ సహకారం
లేడీస్ అండ్ జెంటిల్‌మన్!
దయచేసి నిశ్శబ్దంగా ఉండండి!"

వాళ్లందరూ నిశ్శబ్దంగా కూర్చున్నారు
మట్టి ప్రతిమల్లా ఏమీ మాట్లాడకుండా,
శిలా విగ్రహాల్లా, లోహపు దిమ్మల్లా చలనరహితంగా

సంగీత సామ్రాట్ వేదికనెక్కి
ప్రేక్షకులకు వినయపూర్వక అభివాదాలను తెలియజేసాడు.
ఆ మ్యూజిక్ కండక్టర్ చేతిలోని కర్ర
అతడి రెండు వేళ్లమధ్య ముగ్ధ మనోహరంగా కదుల్తుంటే
సంగీత స్రవంతి ప్రవహించబోతున్నది వివిధ వాయిద్యాల నుంచీ

రెక్కలు విప్పార్చిన పక్షీంద్రునిలా
అతడు తనరెండు చేతుల్ని బార్లా జాపి
శాంతిని, ప్రేమను, ప్రశాంతతను అభిలషించాడు.

వివిధ వాద్యకారులంతా సిద్ధంగా ఉన్నారు
వారివారి స్థానాలలో తమ నాయకుడి సంజ్ఞలను గమనిస్తూ-
నాయకుడింకా స్థాణువులా నిలబడే ఉన్నాడు
ఈ పూర్తి నిశ్శబ్దంలో వినవస్తున్నది గుండెచప్పుడు మాత్రమే
ప్రేక్షకుల గుండె చప్పుళ్లు క్రమేపీ ఒకే లయలోకి వచ్చాయి.

పక్కనున్న చెట్ల నుంచి గాలి నెమ్మదిగా వీచగా
ఆమె తన కనులను తెరచింది మెల్లమెల్లగా
మొదటి మెట్టు దగ్గర ఆమె గజ్జెలు ఘల్లుమన్నాయి
అన్ని దిక్కుల వేపూ పరిశీలనగా చూసి
ఆమె వయ్యారంగా వేదికపై కాలిడింది.
తంబూరాపై వైణికుడు తన వేళ్లను కదిల్చినట్లు
ఆమె నృత్యభంగిమలతో
వినిపించింది షడ్జమం - సా-

అడవి పావురాల కుహు కుహులు
గుండెచప్పుళ్ల కువకువలలో కలిసిపోయాయి
పిచ్చుకల కిలకిలా రావాలు
ఆకుపచ్చని చెట్ల మధ్య అలల్లా కదిలాయి
కోయిల పాట స్పృశించింది గాయపడిన పావురపు హృదయాన్ని
నైటింగేల్ గానం మైనా ఎదను తాకింది.
అడవికి తెలుసు 'మైనా' పిట్ట స్వరపరిమళం
తన రెక్కలనాడిస్తూ ఆమె బయటకు వచ్చింది
ఓ ఉడుత ఎండిన చెట్టు బెరడుపై
దూకి, అటు యిటూ పరిగెత్తసాగింది,

వీణపై కదిలే వైణికుడి చేతివేళ్లలా,
కీబోర్డ్‌పై మీటలు మృదుకాంతితో వెలుగుతున్నాయి.

తన పాదాలను పైకెత్తి
గాలి చూసింది సూర్యుడి వేపు.
నడుమును నాజూకుగా వంచింది.
వడ్రంగిపిట్ట, కవుజు పిట్ట
ఆమెకు చూపించాయి ఆదితాళాన్ని
మంద్ర స్వరానికి దిగివచ్చి
మరల సుడిగాలిలా పైకెగిసింది
ఆ మధుర స్వరాలు అపాత మధురాలు కాగా
రక్తపు లోయలో అలలు అలా అలా కదిలాయి
లేళ్ల గుంపు చెంగు చెంగున ఎగుర్తున్నట్లు
పూలపొదలపై నుంచి దూకుతూ మైదానంలో పరిగెత్తుతున్నాయి
ముదురు నీలం, పాల తెలుపు, ఆకుపచ్చ వర్ణపు నెమళ్లు
రెక్కలు, పింఛాల్ని విప్పి చెబుతున్నాయి
విశ్వాంతరాళ విశేషాల్ని తమ పాదాలతో
ఆ అద్భుత వాతావరణంలో
శాంతి పరిఢవిల్లగా,
ఆకుల గలగలలు, పక్షుల మిలమిలల మధ్య
సుహృద్భావ ధోరణి విరాజిల్లినది
వాయువీచిక మరింత వేగంగా నర్తిస్తుండగా-

ఇంధనం తగ్గిన సూర్యుడు
చల్లబడుతున్నాడు క్రమేపీ
చీకటి మరింత చిక్కబడుతున్నది
విరిగిన వెన్నెల గాజు శకలాల మధ్య
వెల్లువలా ప్రవహిస్తున్నది సంగీతం

సభికుల హృదయస్పందనలు తాళం వేయగా
వనం, వనవాసులు వంతపాడగా
వాద్యబృందపు ఆలాపన
సముద్రపు అలలా ఉవ్వెత్తున లేవగా
ఇది అపూర్వ సృష్టి
నర్తించే వాయుకన్య
తన కరచరణాలతో సృజించింది ఇంద్రజాలాన్ని
తన నుదుటిపై నీలిచంద్ర స్ఫటికం ప్రకాశించగా
మునివేళ్లపై నర్తిస్తూ రాగ తాళ లయ
సమన్వయంతో నిర్దిష్ట స్థానం చేరుకున్నది.
తన అపురూప లావణ్యాన్ని కళ్లు చెదిరేలా
కనిపింపచేస్తూ, నిలబడిందో క్షణం నిటారుగా
పాదాల నుంచీ కాలి అందియల కదలికతో
మొదలైన తరంగం, నడుముకున్న వడ్డాణాన్ని చేరి,
అక్కడ నుంచి కంఠహారానికి, చేతుల కంకణాలకు
పాకి, అధరాలను కంపింపజేసి, ముక్కెర
మృదువుగా కదలగా, నుదుటిపై ముంగురులు
చక్కగా నృత్యం చేయడాన్ని చూసి
తన్మయులైనారు సభికులందరూ.
వారి ఆకుపచ్చ, నీలి, గోధుమరంగు, నలుపు
వర్ణపు కనులలో మెరిసాయి ఇంద్రధనుస్సులు.
అదే సమయంలో సంగీత దర్శకుడు
చూసాడు సభికులవేపు, అతడి నరనరాన
విద్యుత్తు తరంగాలుగా విస్తరించడం
తిలకించారందరూ మెచ్చుకోలు కనులతో!
ఆ మంత్రముగ్ధ విభావరిలో మనోహర
మంద్రసంగీతం సభికుల మనసుల నూయల
లూగించగా, తలలూపుతున్నారు వారు పారవశ్యంతో.

ఇరవై అయిదు సెల్లోలు, వయొలాలు,
వాటి తంత్రులపై జాలువారుతున్న సంగీతఝరులు
నాట్యమాడుతున్న అంగుళిలు
వివిధ వాయిద్యాల విన్యాస లహరులు
ఆలపించాయి గాయపడిన పావురపు
వేదనను, అరణ్యమంతా ఒకే గొంతుతో ఆ క్షణాన!

ఆ స్వర సమ్మేళన ఇంద్రజాలం మేలుకొలిపింది
శిథిల నాగరికతలపై నిదురిస్తున్న సముద్రాన్ని.
గాఢనిద్రలో ఉన్న జలధి ఉలికిపడి లేచింది
కళ్లు నులుముకుంటూ, చేతివేళ్లు విరుచుకుంటూ,
క్రమేపీ ఉధృతమై రక్తనాళాలలో ఉబికింది ఉవ్వెత్తున.
సంగీత మాధుర్యంలో తడిచి ముద్దైన కళాకారుల నుంచి
వివిధ వాద్యాలకు, తంత్రులకు, కీబోర్డు మీటలకు
ప్రవహించి, ప్రవహించి రక్తపులోయ
అంచున లోతుగా, అనంతంగా నిలిచింది ఉత్తుంగ తరంగంగా!

స్వర సమ్మేళనమొక పక్క
స్వస్థత చేకూర్చినది గాయపడిన పావురానికి!
మరొక పక్క తనలో లీనం చేసుకుంటున్నది,
నింగిలోని దివ్య సింహాసనాన్ని తాకిన
అరణ్యపు సహజ ధ్వనులను;

గాయపడిన పావురం ఉపశమనం లభించగా అంటున్నది–
"మనమందరం కలిసి కూర్చుని శృతి మాధుర్యపు వర్ణాలలో
శాంతి లయను కరిగిద్దాం, హృదయాంతర్గత రహస్యాలను
వెల్లడి చేస్తూ స్వరాన్ని భువిపైకి తీసుకువద్దాం.
విరిగిన చంద్ర కంకణాన్ని అతికించి
రాత్రి సముద్రపు చీకటిలోంచి

నూతన సూర్యుడిని ఆవిష్కరిద్దాం
మనమందరం కలిసి కూర్చుందాం!"

పావురపు కోరిక
కరిగి కన్నీటి బొట్లుగా మారి,
కలిసిపోయింది సముద్రంలో.
అగాధంలో ఏదో అలజడి ఏర్పడి
సునామీ అలలు ఉవ్వెత్తున లేచి
శాంతి ప్రశాంతతల నృత్యాన్ని ప్రదర్శించాయి.

చీకటి అగాధం నుంచి ఆవిర్భవించింది ప్రపంచశాంతి
స్వర సమ్మేళనం పతాకస్థాయికి చేరగా
వాయువీచికలు సుడులు సుడులుగా తిరుగుతూ
రుధిర వర్ణాన్ని సంతరించుకున్నపుడు
తన చేలాంచలాన్ని తన చేతుల్లోంచి వదిలించి
మబ్బులలోని హరివిల్లులా
ఆ వస్త్రం లోయను కమ్మివేసింది.
పతాక సన్నివేశంలో సముద్రం
నదులు, ప్రవాహాలలో పయనిస్తూ
శిలా నిశ్శబ్దాలపై కురిపించింది వానజల్లులను–
రక్తపు రంగు లోయలో తరంగాలు
వర్షపు నీటి చుక్కలై, ధాన్యపుగింజలై,
మంచు బిందువులై మరల కలిసిపోయాయి ఇంద్రధనుస్సులో–
తూర్పు నుంచి పడమర వరకు
నగరాలు, పట్టణాలు, గ్రామాలు, వీధులు, పాఠశాలలు,
కర్మాగారాలు, ఇళ్లు, గోడలు, గవాక్షాలు,
పిల్లల పెద్దల హృదయాలలో ముద్రించబడినాయి.

ఓ ప్రభూ!

ఇది నా స్వప్నం

నా కనుగొలకుల దాగివున్న

కన్నీళ్ల ప్రతిరూపం, వలయాంతర వలయం.

దాని పరివ్యాప్త ఊపిరి అణువులను

ఒక హారంగా మార్చుము, తండ్రీ!

నా కలలను వాస్తవ రూపంగా ఆశీర్వదించుము!

*****

# 26. ఇక్కడే ఎక్కడో నా కవితను ఉంచాను

కొద్దిసేపటి క్రితం
ఉదయపు నాసికా రంధ్రాల్లోకి
మొబిల్-ఆయిల్ పొగలు కరిగిపోయినపుడు
ఇక్కడే ఎక్కడో నా కవితను ఉంచాను.

ఇంకా కుట్టని చిరుగుల కలల పీలికలు,
విద్వేషపు ఆకుపచ్చ నిద్రలు, నిద్రపోని రాత్రులు,
ప్రాపంచిక భయాలు, దిగుళ్లు
వీటితో నింపిన దిండుకింద ఉంచాను
నేను నా కవితను.

నా కవితలోని పదాలు
పరిమళభరిత తుషార బిందువులై
నా ప్రియురాలి గులాబి చెక్కిళ్లపై జాలువారగా
ఆమె పాలమెరుపు లావణ్య శోభలను
ఒక్కొటొక్కటి ఏరి హారాన్ని కూర్చాను.
ఆమె నడకలోని సొబగులన్నీ
ఈ వాక్యాలలో పొందుపరచాను.
తేనెలూరు ఆమె మధురాధరాల
తియ్యందనాన్ని వాటి కొసగినాను.

'సాకి' చేతి వెండి మధుకలశంలా
ప్రేమనతిశయింపచేయు చూపులు
అందీ అందనట్లుండే ఆమె దేహకాంతుల మెరుపులు
క్రీగంటి చూపులతో ప్రేమికుల హృదయాలను
గాయపరచే నేత్రాలు.

చాలారోజుల తరువాత
మెల్లగా రగుల్తున్న జ్వాలపై
నా నాడీ స్పందనలనుంచాను
మరింతగా వేడెక్కేందుకు.

ఈ ప్రపంచపు నడకలు వింతగా ఉంటాయి.
విశ్రాంతి దొరకదు ఒక్క క్షణమైనా!
కళ్లలో పడుతుంది ధూళి,
మానసిక ప్రశాంతతకై వెదికేప్పుడు.
కాలచక్రంలో అడుగులు వలయంగా పడేప్పుడు
ఏ కవిత, ఏ కాగితంపై వ్రాసానో గుర్తుండదు.
ఛిద్ర స్వప్న శకలాలు రాలిపడిన మూలలపై
కోరిక సాలెపురుగు గూడుకడుతుంది.
ఆ గోడపై అద్దమొకటి
అనవసరపు ప్రతిబింబాన్ని ప్రతిఫలిస్తుంది.

ఈ ప్రపంచపు నడకలు వింతగా ఉంటాయి.
విశ్రాంతి దొరకదు ఒక్క క్షణమైనా
చాలా రోజుల తరువాత
ఈ సెలవుదినం కూడా దిగులులో అదృశ్యమవుతుంది.
కాగితపు ముక్కలలో,
హృదయపు లోతులలో,
ఎవరికి తెలుసు?
ఏ క్షణానికి దీనిని ముడిపెట్టి
నా రక్తపు లోతుల్లోకి విసిరానో నా కవితను?

కాసేపు గడిచాక
సాయంకాలం వస్తుంది కూనిరాగం తీస్తూ
రాత్రి చేలాంచలం

నెలవంక నుదుటి నుంచి జారి
నా కనులను కప్పివేస్తుంది.
అదే బాధలో
మొబిల్ ఆయిల్ పొగ కరగడం మొదలవుతుంది.
ఉదయపు నాసికా రంధ్రాలలో.
దృశ్యం మారుతుంది, నేను మరల వెదుకుతాను
ఇంకా కుట్టని చిరుగుల కలల పీలికలు,
విద్వేషపు ఆకుపచ్చ నిద్రలు, నిద్రపోని రాత్రులు,
ప్రాపంచిక భయాలు దిగుళ్లు
వీటితో నింపిన దిండు కింద ఉంచిన నా కవితకై.

జీవితపు పసుపుపచ్చ గోడకు ఆనుకుని
నేను ప్రశ్నిస్తాను ఒంటరితనాన్ని...
–"నీవు చూడలేదా?
నేనిక్కడే ఎక్కడో నా కవితను దాచాను".

*****

# 27. చిట్టచివరకు

ఎప్పుడైతే
ఆ కిటికీలో
ఉదయ వసంతం ఆమె కనులను విప్పారుస్తుందో
ఎప్పుడు ఆ పూలపొద వికసిస్తుందో
అప్పుడు ఐక్యతాపుష్పం చిరునవ్వు నవ్వుతుంది
వర్ణాలు తమ దుస్తులను విడుస్తాయి,
కలల తెరల వెనుక.
ఎవరివో సుగంధభరిత అధరాలు
నా హృదయపు అద్దాన్ని ముద్దాడుతాయి.
ఎవరికి తెలుసు?
ఎప్పుడు
ఏ సమయాన
వాయువీచికా శృంఖలాలు విడివడతాయో,
పరిమళాలు వెదజల్లబడతాయో,
నా ఆత్మాహృదయాన్ని శుభ్రిస్తూ-
ఎవరికి తెలుసు?

*****

# 28. పూడ్చలేనిది

అది పూడ్చలేనిది.
ఓ అమాయక హృదయమా!
కళ్లు మిరుమిట్లు గొలిపే ఆమె అందం ముందు
వినయపూర్వకమైన ప్రేమ
వంగి నమస్కరించాలనుకోదు.

ఆమె మొక్కవోని సౌందర్యానికి
నేనెన్నో పగలూ–రాత్రుళ్ల దొంతరలను కోల్పోయాను
నా త్యాగం సరిపోలేదేమో!
దొంతర కట్టనివింకెన్నో దినాలున్నాయి,
నా గతించిన వయసు మాళిగలో!
ఆమె కనురెప్పల నీడకై ఆశపడిన
ఏ కాగితంలో ఆ సుందర దినాలను నిక్షిప్తం చేసానో?
విలువ కట్టలేని మంత్రముగ్ధ దినాలు
పూల పరిమళాలను ధరించిన
వాయువీచికా సింహాసనంపై కూర్చున్న
అందమైన ఆ రోజులు.

ఆమె అధరాలపై హరివిల్లు రంగులనద్దాలనే ఆశతో
నేను పట్టించుకోలేదు
ఏ కాగితపు పుటపై ఆ మధ్యాహ్నాలను భద్రపరచానో?
బంగరు సూర్యకాంతుల వెలుగులో
మెలకువ మార్మిక రహస్యాలను
ఎలా శోధిస్తుందో వాటిని?

పండుమిర్చిని పైకప్పుపై ఎండబెట్టే దినాలలో
వీధులలో నిశ్శబ్దం ప్రతిధ్వనిస్తున్నపుడు
ఆమె వెచ్చని పరిమళాలలో
కాలిపోతున్న క్షణాలను లెక్క చేయలేదు నేను.
వాటికి తెలియదు
ఏ సాయంకాలపు దుఃఖగీతాలు,
అనేక ఉద్విగ్న ఉద్వేగ క్షణాలలో గతించాయో!
కోరికల కొవ్వొత్తి కాంతికి ఎదురుగా
వంగి నిలబడి, నిశ్శబ్దపు అంతరార్థాన్ని కనుగొనదలచాను,
ఆమె తీక్షణ, దయలేని కనులలో
ఓ పదపు వెలుగు, రూపు సంతరించుకుంటున్న కల
ఈ పరాజయ సంఘటన గాథలో,
నేను పట్టించుకోలేదు ఏ దినపు అంత్యక్రియల గురించి
ఏ పుటలో వ్రాసానో!

గత కాలపు మాళిగలోకి వెళ్లాక గ్రహించాను,
ఆ దుమ్మూ ధూళి నుంచి నేను కోల్పోయిన దానిని పొందలేనని
ఆ లోటు పూడ్చలేనిదనీ....

ఓ అమాయక హృదయమా!
ఆమె మిరుమిట్లు గొలిపే సౌందర్యం ముందు
వినయపూర్వకమైన ప్రేమ
వంగి, నమస్కరించాలనుకోదు.

*****

# 29. జ్ఞాపకాల బంధం

ఏ జ్ఞాపకాల బంధాన్ని గుర్తు చేసుకోను నేను?
నీ కనులలోని నక్షత్రాల మెరుపును చూడలేదు,
మంద్రంగా కంపిస్తున్న నీ అధరాలపై
మాట్లాడని పదాల మాధుర్యపు మంచునూ చవిచూడలేదు,
నీ నుదుటిపై చందమామను చూడలేదు
నీ చెవికమ్మలపై ప్రతిఫలించిన వెన్నెలనూ గమనించలేదు.

నీ పట్టు అంచు చీరకొంగు చుట్టుకున్నది నా నడుముకు,
నీ అంగుళిల సున్నితత్వం నన్ను స్పృశించినది
అయినా అవి నా ఆత్మను తాకలేదు.
ఒక విసిగించే కలలా నీవు నిష్క్రమించావు
కనురెప్పలను తోసుకువచ్చే, జ్ఞాపకాల బంధంగా!
నా ఆత్మా! ఎందరు శత్రువులు ఇంతకన్నా నిర్దయగా
ప్రవర్తించలేదు? సముద్ర తీరాన నీ నగ్న పాదాల
పై నిలిచిన తడి ఇసుక రేణువులను అలల నీళ్లు
దొంగిలించలేదా? పాదాలు ఇసుకలో కుంగి
నట్లై నీవు తూలిపడలేదా!

నీటి అలలు శత్రు సమూహాలై
నీ పాదాల అడుగున ఉన్న ఇసుకను కోసివేస్తుంటే
నేను గడచిన కాలాన్ని గుర్తుచేసుకుంటున్నాను–
నా శత్రువులు నా సందపలనన్నిటినీ దోచుకున్నా
నా గుండె ఎడారిలో కల్లోలాన్ని సృష్టించిన
ఆ జ్ఞాపకాల బంధం అలానే ఉన్నది.

ఎవరికి తెలుసు
కష్టాల సమూహాలు మనిషిని చుట్టుముట్టినపుడు
అవి అతడిలోని ఆఖరి రక్తపుచుక్క వరకూ పిండేస్తాయని,
అప్పుడతడికి మిగుల్తాయి, ఇంత నేల,
కళ్లకు కనిపించే నింగి, వెన్నెల కురిపిస్తున్న చంద్రుడు.

రాత్రి పడుతున్న సమయంలో
నిన్ను గుర్తు తెచ్చుకుంటాను పాల తెలుపు వెన్నెలలో
ఒక విసిగించే కలలా నిష్క్రమించే నీవు
నా కనురెప్పలను తోసుకుంటూ వెళ్లిపోయావు
అదే ఓ జ్ఞాపకాల బంధమై
నిన్ను పిలిచేలా చేస్తున్నది.
నీ కనులలోని నక్షత్రాల మెరుపునూ గమనించలేదు,
నేను నీ నుదుటిపై చందమామనూ చూడలేదు.

*****

# 30. దెబ్బతిన్న నిరీక్షణ

ఆ అద్దంలో
అదే ప్రతిబింబం
నా ప్రేమ
నిన్ను ప్రేమించిన వారి ఆశ్చర్యం
అద్దం పగిలేవరకు
ఈ ఆశ్చర్యం అలానే ఉంటుంది
జీవ బంధాలు
మన చేతుల్లోంచి పాయేంతవరకూ-

*****

# 31. ఎప్పడు కనుగొన్నావు దీనిని?

చేతికందేంత దూరంలో
ఆకాశపు రంధ్రాల నుండి
అసంఖ్యాక తారలు దిగివస్తాయి.
బురదపై, కాంక్రీటు పైకప్పులపై
నిద్రతో తయారైన గడ్డిపరుపుల దిళ్లపై
కనుల నిండుగా నిద్ర
మెరుస్తుంటుంది నక్షత్ర రాశులలో...

ఎప్పుడు చూసావు నీవు,
వీధులలో
పైకప్పులలో
దుమ్ముకొట్టుకున్న వలస శిబిరాలలో
నక్షత్ర సమూహాలు
కనిపించని నిశీధిమెట్లపై ఎలా దిగివస్తాయో
మంచాల చుట్టూ మునివేళ్లపై నడుస్తూ
కదిలే రహస్యాలలా...
ఎదపై వీచే గాలిలా....

నీవెప్పుడైనా కోరుకున్నావా
లాంతరు మసక చీకటి నుండి బయటపడి
తారాపథానికి చేరుకుని
నీ సంచిని నింపుకుందామని?

మనం అలవాటు పడిపోయాం
అడుగులు పైకెత్తి
నక్షత్రాల రాశిని మన జేబుల్లో నింపుకుంటుంటే
జేబులు చిరిగి
నక్షత్రాలు రాలి ఫక్కున నవ్వుతుంటాయి.

నీవు చూస్తుంటావు
ఆశ్చర్యం నిండిన కళ్లతో నక్షత్రరాశులను-
నీవు ఏదో ఒకరోజున
చిత్రించాల్సిన కలగా దానిని భావిస్తావు.

పట్టణాలలో నివసించేవారికి
నింగి కానరాదు
వాళ్లనుకుంటారు తమ తలలపై ఉన్నది
బోర్లించిన ధూళి పాత్ర అని.

చుట్టూ గోడలున్న
మట్టి, కాంక్రీటుపై కప్పుల మీద నుంచి
నిటారుగా గాని, తలకిందులుగా గాని
తొలిసారిగా నీవు నింగిని చూసినపుడు
ఆశ్చర్యం నిండిన నీ కళ్లలో వెలుగుతాయి నక్షత్రరాశులు.

*****

# 32. అటువంటి ఇల్లు ఒకటి ఉండేది....

ఆ ఇళ్ల మధ్య
అటువంటి ఇల్లు ఒకటి ఉండేది
బొట్లుబొట్లుగా ఒంటరితనం నన్ను పీల్చేసిన ఇల్లు
దీర్ఘ నిశీధి రాత్రులను, లాంతర్లలా వెలిగే స్వప్నాలను
కొండలంత భారాన్ని మోసుకుని
సాయంకాలపు బడిలో ఉక్కిరిబిక్కిరైన విసుగు పుట్టే దినాలను,
బొట్లుబొట్లుగా ఒంటరితనం నన్ను పీల్చేసిన ఇల్లు
ప్రతిరోజూ
గతకాలపు మంచిరోజుల కలలు
హృదయాన్ని తట్టకుండా ప్రవేశించినపుడు
మగతనిద్రలో ఉన్న కళ్లు
చిరుగాలి చప్పుడుకు ఉలిక్కిపడతాయి.

ఆ ఇంటి తలుపు దగ్గర్నుంచి వీధిమూల వరకూ
గుండెల్ని బద్దలుకొట్టే నిశ్శబ్దం
బురద పూసుకున్న ముఖాలు
ఊడిన చెట్ల బెరడులా కోరికలు
ఒంటరితనం దుప్పటికింద కప్పబడిన కళ్లు
చుట్టూ మధ్యాహ్నపుటెండ మాడ్చివేస్తుండడం
అది పరిపాటి కాగా
హృదయం, మనసు కలిసిన స్వప్నం
ఎవరు ఎవరితో సాహచర్యం?
మనం అనుకుంటాం అన్నీ మనకు పరిచయమేనని!

నీ సంభాషించే నయనాలు
నీ అంగుళిల చివర నీ పేరు ఎరుపుదనం
గులాబీల పూలగుత్తి
అన్నీ నా స్వంతమే అనిపిస్తాయి
నేనప్పుడు చేరుకుంటాను కథాప్రవాహంలో నీ కనుల వద్దకు
నీ సాయంకాలాల నుంచి నా ఉదయాలకు
పూల సుగంధాల మధ్య నా కలల ప్రపంచం మినహా
ఏమీ కానరాదు, నిన్ను ప్రేమించిన కాలపు ఊపిరి ప్రపంచంలో.

ప్రియతమా!
నీకు తెలియదు, గతకాలపు వీధుల్లో నడవడం గురించి
కాలం ఎవరికోసమూ ఆగిపోదు.
దురాశాపరుడిలా అది అసాధ్యాలను సుసాధ్యం చేస్తుంది
విచారం నిండిన కన్నీటి పాత్రల అంచుల్ని పగలగొడ్తుంది.

నీకు తెలుసా?
ఎన్నిసార్లు నీ కనులకు కాటుక నవ్వాలని పరితపించానో-
ఇప్పుడనుకుంటాను
ఇది చాలు నాకు
ఈ కాస్త వాస్తవం, కాస్త పూలసుగంధం.

*****

# 33. కవి సమాధిలోకి ఎవరు దిగుతారు?
## (విప్లవకవి ఫైజ్ అహమద్ ఫైజ్ కోసం)

ఈ భూమిపై తిరుగాడే అసంఖ్యాకులలో
హృదయం శకలాలైన భక్తుల సమూహంలో
దుఃఖంతో కప్పబడి
తడబడే అడుగులతో అంత్యక్రియల వేపు నడక.
పెదాలు మాట్లాడుతున్నాయి సంతాప వాక్యాలను
కవిత్వ చంద్రుడి గురించి
వారి కళ్లు, పగిలిన హృదయాలు లెక్కిస్తున్నాయి దుఃఖాశ్రువులను
పైకప్పు నుంచి బాధాతప్త నిట్టూర్పు వెలువడింది
కవిత్వ వస్త్రంతో కప్పబడి ఫైజ్ దేహం
అతడి శిరస్సు కింద కవిత్వ పతాక
కాలి బొటనవేళ్లను కలిపి కట్టిన దివ్యదారం
పరమాత్మ వేపు ప్రయాణానికి సిద్ధం.
ఓ, ఫైజ్ అనుచరులారా
జ్ఞానికై దుఃఖించండి.

ఎవరు దిగివస్తారు కవి సమాధిలోకి?
అతడికి తెలియజేయండి, కన్నీరు కార్చవద్దని....
లలిత పదాల సముచ్ఛయంలో.
గాయపడిన అక్షరాలెన్నో ఇతరుల పదాల చేరికతో...
అతడి భవిష్యత్ దర్శనాన్ని
పవిత్ర పదాల నుంచి తొలగించదలచినవెన్నో.

తాజా గులాబిని ఉంచినట్లు
అతడిని సమాధిలో ఉంచండి
తేనెపట్టును కొమ్మనుంచి తీసినట్లు

ఓ, ఫైజ్ అనుచరులారా!
గాలి వీచినంత సుకుమారంగా అతడిని ఉంచండి
అవును
నెమ్మదిగా దించండి.
సమాధి అడుగు చాలా చల్లగా ఉంటుంది.

*****

# 34. ఫైజ్ కవి జ్ఞాపకార్థం

నీవు ఎన్నిక చేసుకున్నావు కుట్టని వస్త్రాన్ని
శాశ్వతలోకంలోకి నిష్క్రమించే ముందు.

ఇక్కడ మేమున్నాం
కన్నీరు నిండిన కనులతో, నిట్టూర్పుల ఊపిరితో
ఆవపూల పచ్చదనం నిండిన పెదాల ప్రకంపనలతో–

దుఃఖిస్తున్న హృదయాలలో
ఎన్నో ఋతువులు సంతాపాన్ని తెలుపుతూ ఉన్నాయి
కాని, నీవు స్వీకరించావు కేవలం కొవ్వొత్తి కాంతి
దుఃఖాన్ని, దుఃఖాలను చిత్రించే చిత్రకారుడా!
ఈ మిగిలిన శోక శకలాలను
ఏ కనులు పోగుచేస్తాయి?
ఏ కనురెప్పలు వాటిని కావ్యంగా మలుస్తాయి?

*****

# 35. అద్దాల గది

బంధింపబడినాను నేను ఓ అద్దాలగదిలో
ఎటువంటి గృహమిది?
ఎక్కడ చూసినా నీ వదనమే,
నా ముఖం కానరాదెందుకని?
విడుదలయ్యే అవకాశం లేదు.
ప్రతి అణువు మీదా
దేహం నుంచి ఆత్మ వరకూ
నీ మనోహరమైన కనులూ, అధరాలే
కాపలా కాస్తున్నాయి రక్షణగా
అన్ని దిక్కుల నుంచీ....

*****

# 36. అహమద్ నదీమ్ ఖాష్మి కోసం

సమస్త లోకాలకు సముద్రాలకు ప్రభువా!
దారి తప్పిన గుంపులో ఎంతమంది,
ఈ శీతల ప్రపంచంలో
తమ హృదయజనిత రుధిరాన్ని కలాల్లో నింపి,
రక్తనాళాల్లో ప్రవహించే పదాల్ని వాక్యాలుగా పిండి,
నమ్మకమనే కాగితం మీద
వివిధ వర్ణ గులాబీ పరిమళాలతో దించుతూ ఉన్నారో!

నిశ్శబ్దపు వస్త్రం చాటున బానిస మనస్తత్వంతో,
బోలు ఛాతీలపై నామ ఫలకాలను తగిలించుకుని
మృత వాక్యాలను నములుతూ, వాళ్లు
వాళ్ల కనులకు కలలుండవు.

పరిమళం లేని వారి నాడీ ప్రచోదనాలు,
ద్వేషం, వంచనాపూరిత ధూళి అలుముకున్న అంగుళిల మధ్య
నిలబడి ఉన్నాడో సత్యవర్తనుడు–
మానవత్వమనే పతాక అంచుల వెలుగులో
జీవన సమస్యలను పారదర్శకం గావిస్తూ–
ఏ రాజుకూ తలవంచలేదు, ధూళి తినలేదు.
ఎవరిపై దుమ్ము జల్లలేదు. పరిమళంలా స్వచ్ఛంగా
ఇతరులను గౌరవిస్తూ ప్రభాత పవనంలా మెలిగాడు.
సముద్రాలకు సమస్త లోకాలకూ ప్రభూ,
నాకూ అటువంటి జన్మనివ్వు
అతడి సత్యవర్తనాన్ని నా గుండె గుడిలో దాచుకుంటాను.

*****

# 37. నేనింకా చేయాల్సిన పనులు చాలా ఉన్నాయి

ఎవరో నా కనురెప్పల వెంట్రుకలను తాడుగా పేని
కలలను కట్టి, ఆ తాడుతోనే నా దేహపు
చీకటి మాళిగలో బంధించినారు.

చీకటిలో ఏదీ కానరాదు, రక్తపు చుక్క వెలుగులో
కలలు నీడలుగా నా హృదయానికి అతుక్కుని
ఎదురు చూస్తుంటాయి విడుదల కోసం.

జారిపోతున్న క్షణాలను చూస్తూ నేను నిశ్చేష్టుడినైనాను
దోసిలి నుంచి ఇసుక జారిపోయి ఖాళీ హస్తాలు మిగిలాయి.

ముదుసలి గొర్రెలకాపరిలా నేను చేయాల్సిన పనులింకెన్నో ఉన్నాయి.
పసిడి ఉదయపు వెలుగుల్లోకి ఈ మందను నడిపించాలి
ఈ ఈ ధూళియాత్రలో నా మంద నుంచి ఒకతార
నింగికెగసి అదృశ్యమవుతుందేమో!

బురదచెప్పుల్లో దిగిపోయిన నా సహచరుల పాదాలను లాగి,
గతించిన ఋతువుల గొంతులలో నాటిన పంట ఫలాన్ని కోసుకోవాలి.
గులాబీలతో అలంకరించబడిన నల్లటి దేహాల్ని పలకరించాలి
ఓ నా ఖైదు చేయబడిన స్వప్నాల్లారా!
మిమ్మల్ని విడుదల చేసే తీరిక లేదు,
నేను చేయాల్సిన పనులింకా చాలా ఉన్నాయి.

*****

# 38. నా కవిత నిన్ను లిఖిస్తుంది

నేను కాదు,
నా కవిత నిన్ను లిఖిస్తుంది.
తన వాక్యాలలో నీ హస్తాల మైనపు మృదుత్వాన్ని వ్యక్తపరుస్తుంది
వసంత ప్రభాత వర్ణాలను
నీ వైడూర్యపు నేత్ర అద్భుతాలను
నీ అందమైన అబద్ధాలను, నిజాలను,
కష్టసుఖాల వైవిధ్యపు రహస్యాలను, ప్రకటిస్తుంది.
ప్రియతమా! నా సౌందర్యపు మెరుపులను
నా హృదయ స్పందనల లయలో వెల్లడి చేస్తుంది.

ప్రియతమా, అది బహిర్గతపరుస్తుంది,
దుఃఖపూరితమైన ఆ ఆనందకర దినాలను;
ఇది నా కవితే అయినా
నాడీ ప్రచోదనాల మధ్య నాకు కానవస్తాయి
నీ అడుగులు, రూపలావణ్యాలు, రేఖలు, వలయాలు....
నీ రూపంలో నేను గమనించని అధ్యాయాలు
నీ నుదుటిపై కానవచ్చే ఉదయ సాయంకాలాలను,
ఈ కాగితపు తెల్లదనంపై నీ ముంగురులు లిఖిస్తాయి
శీర్షికను, కవితా చరణాలను...
నా ఎదను కాల్చే నీ నిశ్వాసాలు
తమంతట తామే శీర్షికను లిఖిస్తాయి
నా రక్తపు వేడి నీ పొందును కోరుతూ
నీ కనుల, పెదాల, వంపుల తీరాలపై
నా ప్రేమరూపిణివైన నిన్ను కవితగా లిఖిస్తుంది;
నా కోసం.

*****

# 39. భయాందోళనలు

నా ప్రతి నరంలో
వ్యాపించి ఉన్నది నిశ్శబ్దం
విరహ వేదన ఉధృతం కాగా
నిన్ను చూడాలన్న కాంక్షతో.
నా అణువణువూ
ఆకుపచ్చటి సగం ఫలించిన స్వప్నం కాగా
కలలు సుగంధాన్ని విరజిమ్ముతున్నాయి.
సహనపు మొగ్గలు అసంఖ్యాకమై
ఆత్మ ఋతువులలో
వ్యాపించి ఉన్నది నిశ్శబ్దం-
నిన్ను వీడి వెళ్లేప్పుడు
ఎక్కడ చూసినా నిశ్శబ్దమే!

*****

# 40. గతకాలపు జ్ఞాపకాలు

సముద్రానికి కాక ఇంకెవరికి తెలుసు
తీరపు దుఃఖాలు?
మనం ప్రయాణీకులం
గాలి, తెరచాపల స్నేహం తెగిపోయింది
కల్లోల కడలిలో ప్రయాణం
పక్షులు చెబుతుంటాయి ఇతర ద్వీపాల గురించి
వాగ్దానపు వాక్యాల్లా, కాలానికి కట్టుబడి
నిరీక్షపు నేత్రాల పల్లకిలోంచి కిందకు దిగినట్లుగా-

తీరాన్ని చూడాలనుకున్నపుడు
నీటిగోడలు ఒకదానిపై ఒకటి
పొంగుతాయి ఉవ్వెత్తున అదృశ్యంగా;
గతకాలపు విలువలేని అలసట
ఉప్పొంగుతుంది సముద్రంలా...
ప్రతి రక్తపు చుక్కలో, దృశ్య భ్రాంతులలో
మృత్యువు, పూలగుత్తులు వెలుగుతూ కానవస్తాయి,
సంతాపాన్ని వెలిబుచ్చే కొవ్వొత్తుల కాంతిలో.

ఎవరికి తెలుసు హృదయమా!
కల్లోల జలధిలో మన ప్రయాణం
ఎక్కడ నేల కానవస్తుందో,
దాని వెనుక ఏ సముద్రం దాగి ఉందో!

*****

# 41. కాస్త ఆలోచించు!

ఈ గుచ్చుకునే క్షణాల చర్చ ఎటువంటిది?
ఒకవేపు నేను, మరోవేపు నీవు.
ఇద్దరి మధ్య ఓ మంచుగుట్ట
ఈ ఒంటరితనపు దృశ్యంలో
కనిపించేదల్లా ఓ విరహపు శకలం
మంచుగుట్టకు తగిలి చెల్లాచెదురైన క్షణాల ధ్వనులు.

వదిలేయ్!
ఎవరి కనుల ప్రార్థన ఈ అకారణ దూరానికి కారణం?
ఓ మంచుకొండలా నీ దేహంలోకి జొరబడుతున్నది.
ఈ క్షణాన.... కాస్త ఆలోచించు
ఈ అకారణ ఒంటరితనంలో ఎవరు ఎవరిని గుర్తు తెచ్చుకుంటున్నారు?

*****

# 42. నిష్ఫల వాయువీచికా!

జైలుగోడ, సంతాపగీతపు పైకప్పు
అమాయకత్వపు వంపురేఖ గొప్ప దృశ్యాలు
మనం ఉన్నాం వాటి మధ్యన
ఇక్కడే విడిపోయిన బందీల ఊపిరులు
పసుపు పచ్చ ఆకురాలు కాలానికి బంధించబడినాయి
బందీలుగా ఉన్న మనం పట్టించుకోము.

ఓ నిష్ఫల వాయువీచికా!
విరహవేదన బొట్లుబొట్లుగా
నీ హృదయపు అంచు నుంచి జారేంత వరకూ
ఈ కనులూ, పెదాలు నిశ్చలంగా ఉంటాయి.
ఘనీభవించిన క్షణాల వెనక, చూడవచ్చు వాటిని
నా ప్రియురాలుండే వీధిలోకి
తెరుచుకునే కిటికీలో
కోరిక రెక్క ఊపిరి తీసుకుంటుంది.
శీతాకాలంలో
గులాబీ బుగ్గలు వికసిస్తాయి
మధుకలశపు కంఠరేఖపై.

*****

# 43. నీరు-ధాన్యం లాంటిది ప్రేమ

ఓ లేడికనులదానా!
నా ప్రాణపు ఎడారిలో విహరించే లేడికూనా!
ప్రేమ అనేది నీరు-ధాన్యం లాంటిది సుమా!
అది హృదయాలను పట్టణాలు, వీధులు, వనాలు, లోగిళ్లలోకి
ఆకర్షిస్తుంది గులాబి పూల తీగలా!
కోరికల గుచ్ఛంపై గాలిలో పయనిస్తూ
పరిమళాలను వ్యాపింపచేస్తుంది.

నది ఒడ్డున, ఎడారి అంచున
ఒయాసిస్సు హృదయంలో
కోపం తెప్పించే స్వప్నంలోలా
కనిపించీ, కనిపించని దారిలా-
ఏదో గమ్యపు దూరాన
ఉదయపు తాజా గులాబీపై
మనోహర సాయంకాలపు గీతమై; ఒంటరి కుటీరంలో
ఎండకు రక్షింపబడి హృదయాలను బంధిస్తుంది
వెంటబడి మరీ...

ప్రేమ అనేది నీరు-ధాన్యం లాంటిది
విధి లిఖితమైతే, శరీరంపై కురుస్తుంది వానజల్లులా
వివిధ వర్ణ పుష్పాల ఉపరితలాలపై కలిసిపోతుంది
ప్రతి రక్తబిందువులో నెప్పి, బాధలు, కేకలు కలిసి
ఎవరినో తీవ్రంగా కాల్చివేస్తాయి.

నా ప్రాణపు ఎడారిలో విహరించే లేడికూనా!
ఈ దృశ్యమొక భిక్షాపాత్ర
చేతుల్లో ఉంచుకో
మట్టి చెప్పులు తొడుక్కుని
మెడలో రుద్రాక్షమాల ధరించి
ప్రేమికుడై రంఝా (Ranjha) నిపుణతను అధరాలపై ధరించి.

ఓ నా హృదయమా! ఈ ఎడారి నుంచి బయటపడు
ఎందుకంటే ప్రేమ అనేది నీరు–ధాన్యం లాంటిది
ఓ నా ప్రాణమనే ఎడారిలో విహరించే లేడికూనా!
ఎవరికి తెలుసు, ప్రేమికుడు ఎక్కడ నుంచి వచ్చి
ఎవరి గుమ్మం దగ్గర నిలబడతాడో,
ఎవరి దోసిలి నుంచి బాధా భిక్షను స్వీకరిస్తాడో,
ఎందుకంటే ప్రేమ అనేది నీరు–ధాన్యం లాంటిది.

*****

# 44. హలో!

ఇది సాయంసంధ్యకు కాస్త ముందు సమయం
మిణుగురు పురుగులు మిలమిలలతో
గాలిలో ఓ మాయాదృశ్యం
మాటలకు ఆకుపచ్చని స్వప్నాల రుచి
గాలి ఆకుపచ్చని చేలాంచలాన్ని ధరించి
సువాసనల అంచుపై పాదాలూని
శుభ్రించబడిన చెట్ల చిగుళ్లు, ఆకులపై
ఓ మంత్రముగ్ధ ప్రవాహంలా మాయమవుతుంది.

ఈ చక్కటి సమయాన నీతో సంభాషణ,
అయినా, నిశ్శబ్దం నిలబడి ఉంటుంది,
టెలిఫోన్ శబ్దం పక్కన రక్షక భటుడిలా!
గడియారపు ముళ్లు గుచ్చుకున్నాయి నా గుండెలో బాకుల్లా
కాలమనే ముల్లు నా గొంతునొక్కి 'హలో' అన్న మాట కూడా
రానీకుండా చేస్తున్నది.
సన్నిహితత్వపు రుచిలో మునిగి నా ప్రతి అణువూ ఎదురు చూస్తున్నది.

ఎందుకు నా నాడి ఆగిపోతున్నది టెలిఫోన్ గంటలా?
నాతో మాట్లాడాలనే నీ కోరిక
ఎందుకు నీ మునివేళ్ల వద్ద ఆగిపోతున్నది?
గులాబీ రేకల అణువుల వద్ద ఆ కోరికను నిదురలేపు!
ఫోనులో నీ మాట వినబడగానే
ఆగిన నా నాడి తిరిగి స్పందిస్తుంది.
అలాగే, నీ గుసగుసలను నిరంతరాయంగా సాగనీ
ప్రణయ సుగంధం అలా ప్రవహించనీ!

*****

# 45. ఒంటరితనం

నా ప్రియతమా!
నీవు నగరంలో లేనపుడు
నా ప్రేమనగరి కప్పబడిపోతుంది మంచుతో.
కనులలో ఒంటరితనం గడ్డకట్టి
పెదాలపైన దుఃఖిస్తాయి క్షణాలు
నా కాలివేళ్లకు అతుక్కుంటాయి దారులు.

నీవు నగరంలో లేనపుడు
గాలి అందంగా వీచదు
పరిమళాల చేతులకు సంకెళ్లు వేయబడతాయి
ఉద్వేగాల హోరులో
నీ రూపును దాల్చి నీకన్నా ఎక్కువ ఉద్విగ్నుడనౌతాను.

*****

# 46. రెండు కాలాల కవిత

**1**

ప్రేమ పొంగుతున్న రోజు
నీ ఒడిలో వికసించడానికి
నా కనురెప్పల అంచుల నుంచి జారి
నీ 'కొలొన్' సువాసనలలో మునిగి
నా నరనరాలలో ప్రవహించి
నీ సౌందర్యపు గుమ్మం ముందుకు తెస్తుంది
తరువాత మృదువుగా
నాడీ స్పందనలా అదృశ్యమవుతుంది
ప్రేమ పొంగుతున్న రోజు.

**2**

ప్రేమలేని రోజు
పసుపుపచ్చ కాలిన ఆకులా నేలపై పడి
నా నరనరాలను కట్టిపడేసి
నన్ను అద్దాల మేడ వద్దకు తీసుకువస్తుంది.
దానిలో ఘనీభవించిన నీ కర్కశ సౌందర్యం
శీతల క్షణాల గుండా పోతూ
ఒక్కక్షణం నా గుండె నీడలో నిలబడుతుంది
ఆ తరువాత నెమ్మదిగా
ప్రతిరోజూ ప్రేమరాహిత్యం కొద్దికొద్దిగా అదృశ్యమవుతుంది
హృదయ స్పందనలా!

*****

# 47. అనుమతి

ఓ నా యువరాణీ!
ఈ వింత మిణుగురు పురుగులు
కట్టిపడేసే నీ కనులలో
మిలమిలా మెరవడానికి ప్రయాస పడ్తున్నాయి.
ఒక్కసారి నీ కనురెప్పలను పైకెత్తి
వాటికి స్వేఛ్ఛ నిమ్ము
ఒక్కక్షణం చాలు
నేను వాటితో సంభాషించడానికి–

ఈ మిణుగురు పురుగులు
ఒక్కక్షణం తమ రెక్కలను కదిలిస్తూ
వచ్చి నా గుండెపై వాలాయి
ఈ పాల వెన్నెల నిశ్శబ్దంలో
వాటిని నా శరీరంపై తారలలా ప్రకాశించనీ,
నా చేతివేళ్ల కొసలలో వేగంగా
నా మృదు స్పర్శవేడిలో, వాటిని పయనించనీ!

*****

# 48. ఒప్పుకోలు

నేను ప్రమాణం చేస్తాను ఆ ఉదయపు అద్దంపై
దేనిలో అయితే నీ దుస్తుల వందలాది రంగుల ఛాయలు ప్రతిబింబిస్తాయో,
బంగరు మధ్యాహ్నాలు భగభగమండే ఎండతో వీధులను కాల్చివేస్తాయో,
చెట్లకు వేలాడే గాలులు పరిమళాలతో పరవశిస్తుంటాయో,
కనులను, పెదాలను నిశ్శబ్దపు ఒడిలో
నింగి వస్త్రం వెనుక దాచుకుంటాయో
శరీరంలోని ప్రతి అణువూ ఆ స్పర్శకు పులకరిస్తుందో
నేను ప్రమాణం చేస్తాను ఆ ఉదయపుటద్దంపై...

నేను ప్రమాణం చేస్తాను సాయంకాలపు రహస్య క్షణాలపై,
నా కనురెప్పలతో బంధించి నీ నుదుటిన అమర్చిన చంద్రుడిపై,
ప్రియతమా! నేను ప్రమాణం చేస్తాను దుర్భర రాత్రి జలధిపై
మన ప్రేమ పరిమళాలను తన లోతుల్లో దాచుకుని
ప్రమాణపు పదాలతో కట్టుబడి ఉన్నదానిపై...

ఈ హృదయం, ఈ హృదయస్పందన
ఈ నాడీ ప్రవాహం, నీ లావణ్యంతో మెరిసే ఉదయాలు
నీ ఒడిలోకి ఎగిరి దూకే మనోహర సాయంకాలాలలో
తొలి పూవునై, ఋతువు జడలో వికసిస్తాను నేను.

*****

# 49. శుభాకాంక్షలు

ఓ నా పట్టణవాసీ!
ఈ రోజులూ, నెలలూ, కాలగణనా
ఈ కలయికలూ, విడిపోవడాలూ
సంధ్యాసమయాన వెలిగే దీపాలూ
ఉదయాన గులాబి ఎదపై అలంకరించబడిన తుషార బిందువులూ,
ఈ రాత్రుళ్లూ, పగళ్లూ
నీకు వసంతకాలం ప్రసాదించిన వాతావరణమూ–

ఓ నా పట్టణవాసీ!
నీ దేహ, ప్రాణాలలో వసంతం వెల్లివిరిసినది
నీ అద్దపు అంచున
కలలుగనే నీ కనుల భ్రాంతులపైన
నీ చక్కని గులాబీ వర్ణంపైన
అటువంటి వసంతశోభను దేవుడు ప్రసాదించనీ–
అందాలు విరజిమ్మే గులాబీలా
నీవు అనవరతం ప్రకాశించుదువు గాక!
నీకు నా శుభాకాంక్షలు!

*****

# 50. ఎప్పుడు ప్రేమించావు?

నీవెప్పుడు ప్రేమించావు నన్ను?
నా ప్రియతమా,
నేను కదా నిన్ను ప్రేమించినది!
నీ సుగంధాలు నా కోరికలతో ముడివడినా
కలవడం లేదెందుకో!
నీ శీతల మౌనం బద్దలయ్యాక ముడులు వీడి
విరహపు కన్నీటి బాధలో శుభ్రించబడతాయేమో!

ఎప్పుడు ప్రేమించావు నన్ను?
నేను కదా నిన్ను ప్రేమించినది!
నీ మృదు స్పర్శ చరణాలను దోసిలిలో నింపి
నా హృదయపు అగాధంలోకి వొంపినావు,
నా భుజాలకు గుచ్చబడిన నా కవితలను,
నీ అధరాల తడితో రూపు మార్చినావు.

ఎప్పుడు ప్రేమించావు నన్ను?
నేను కదా నిన్ను ప్రేమించినది?
నీ ఎర్రటి శీతల నయనాలలో నన్ను కరిగించి
నిగూఢ రహస్యాలలో ముంచినావు.
నేను ఓ వృథా క్షణంలా
నీ పాద రేణువునై నిన్నంటి ఉన్నాను
నీవు నీ పాదాలను కడగలేదు,
ఆ వృథా క్షణాన్ని నుదుటిపై ధరించలేదు
నీ నిశ్శబ్దపు గుప్పిటలో అన్నీ దాగి ఉండవచ్చు
తీరం చేరని సముద్రపు అలలా ఒప్పుకోలూ లేదు.

ఎప్పుడు ప్రేమించావు నన్ను?
ప్రియతమా,
నేను కదా నిన్ను ప్రేమించినది.
నిన్నూ, నీ రంగుల ప్రపంచాన్ని
నీ సంభాషణా శైలినీ,
నీ అబద్ధాలను, ప్రయాణాలను, ప్రమాణాలను,
వేటి మీదైతే నా జీవితంలోని మధుర ఘట్టాలు,
వాయువీచికల స్వప్నాల్లా నేయబడినాయో,
నీ అధరాల, బుగ్గల యవ్వన సొబగులు
నీ సౌందర్య ప్రపంచం నుంచి ప్రవాసం పంపబడినాయో,
అప్పటికీ
నాకు తెలియదు ఎందుకు ఈ హృదయం,
పసుపు మట్టితో చేయబడినది,
ఇంకా ఎందుకు నీ కోసం వెదుకుతున్నదో!
చివరకు
ఎందుకు ఈ విలువలేని హృదయం
ప్రతిసారీ నీ గోళ్లచే గాయపడినా,
ఎందుకు నీకై పరితపిస్తుందో,
తెలుసా నీకు ప్రియతమా!

*****

# 51. నీకు చెప్పాల్సి వచ్చింది

నీ వీక్షణం తరువాత కాస్త విరామం
నా హృదయంపై,
పదాలు, వాటి వికసిత పరిమళాలతో పాటు,
నిశ్శబ్దపు తళుకులలో,
నీటిలో ప్రభవించిన అగ్ని;
అది చెప్పని రహస్యం–
హృదయం తన చప్పుడుకు చెప్పనిది,
అది వివరించని కథ కూడా,
ఆ కథలో
చేతికందేంత దూరంలో
కనుల నిండా కోరిక
చేతికందేంత దూరంలో
స్పర్శలో ఓ అంశ, ఓ స్వప్న క్షణం

*****

# 52. అఖ్తర్ హుస్సేన్ జాఫ్రి కోసం-

అది బాధకో, హృదయానికో అంచు,
స్పందించదు, కరగదు,
కరిగితే నేను సేకరిస్తాను మునిగిపోతున్న పదాలను,
బాధల వరద నుంచి, కవిత వ్రాసేందుకు-

బాధలను విశ్లేషించే పరీక్షకుడా!
అక్కడ ఓదార్పు నిశ్శబ్దంగా కూర్చుని ఉన్నది
వేదన వెలుగుతో కప్పబడి
నీరు నిండిన కనుల రహస్య వీధిలో-

భావ వ్యక్తీకరణ మౌనంగా ఉన్నది,
చేతిలో చేయి వేసుకుని నిలువ నీరులా;
నా ఆత్మపై శీతల సమాధి కప్పబడినది,
వాన కురవని హృదయపు నేలపై,

ఓ, బాధలను విశ్లేషించే పరీక్షకుడా!
నిన్న మమ్మల్ని ఏ పంజరానికి బంధించావు?
బాధదో, హృదయానిదో అంచు కరగలేదు,
నిట్టూర్పుల వేడిలో కవితను వ్రాయలేను, నేను.

*****

# 53. నస్రత్ ఫతె ఆలిఖాన్ కోసం-

నీ కాలి బొటనవేళ్లకు కాలం బంధించబడగా
నీవు త్వరగా వెళ్లిపోయావు
నీ శవపేటిక పక్కన కాలపు లయ తలవంచుకుని ఉన్నది
దుఃఖిస్తున్న హృదయాలలో నీ గేయమాధుర్యం చిక్కుపడింది.

నీ అస్థేయ, అంత్ర, పల్తయిలు
ప్రేమ రహస్యాలు, ధ్వనులు, చప్పట్లు
ఒక ప్రగాఢమైన కోరికతో
నీ రాకను కోరుతున్నవి.

కాలం స్తంభించి, ప్రపంచం నిశ్శబ్దమై
సూర్యచంద్రులు నల్లబడి, ఆకుపచ్చనిచెట్లు
ఆకులు, పూలు రేకులను రాలుస్తున్నాయి
దుఃఖ వదనయై నేల విషాదాన్ని పలుకుతున్నది.

నిట్టూర్పులతో నిండిన గాలి అలలు,
నీ కొరకు సుగంధాన్ని మోసుకువచ్చినవి
సంగీత మాధురి నగర ప్రభువా!
కాలపు జడలో కేవలం నలభై తొమ్మిది మొగ్గలు తొడిగి
ఇంతలోనే నిష్క్రమించావు ఎందుకంత త్వరగా?

*****

# 54. దిల్‌దార్ పెర్‌వెజ్ భట్టి కోసం-

ఎందుకు చిరునవ్వులు చిందించడం లేదు నీవు?
ఎందరో ఘొల్లున ఏడుస్తూ, రోదిస్తున్నపుడు
నీవెందుకు నిశ్శబ్దపు తెల్లటి నూలు వస్త్రాన్ని ధరించావు?
ఎందుకు చిరునవ్వులు చిందించడం లేదు నీవు?

నీ కనులలో ఎంత వేదన దాచుకున్నావు?
ఎన్ని స్వప్నాలను నీవు పేల్చివేసినావు?
స్నేహితుడా, ఎన్ని జీవిత రహస్యాలను భద్రపరచినావు?
ఎంతటి బాధను నీలోనే దిగమింగినావు!

ఎందరి హృదయాలను శోకభరితం చేసినావు,
ఎంతకాలం, దిల్‌దార్, మృతుడిలా నటిస్తావు?
కనులు తెరువు.... మాట్లాడు... నాతో పలుకు!
ఎంత మూల్యమో చెప్పు, నీవొక్కసారి చిరునవ్వు నవ్వేందుకు?

*****

# 55. తహిరా నఖ్వీ కోసం-

ఈ మట్టి దిబ్బ కింద
వసంత ఋతువు స్వప్నం పడి ఉన్నది.
రెండుగా చీలిన గులాబి, విషాద నయనాల ముందు; దండ నుండి రాలి
మట్టిలో పడినట్లు,
కనుమరుగవుతున్న దృశ్యాలను చూసి
హృదయస్పందన తగ్గుతున్నట్లు,
దీపపు వెలుగులు ఆరిపోయే ముందు
పొగగా మారినట్లు....

విడిపోయేప్పటి అంత్యక్రియలు విషాద దృశ్యాలు,
హృదయం, మనసు, ప్రాణం, నిద్రలేని కళ్లు,
వివిధ రకాల దుఃఖపూరిత ముఖకవళికలు,
గుండె తరుక్కుపోయే ఉద్వేగాలు, విషణ్ణ వదనాలు,
లేబ్రాయంలోనే కన్నుమూసిన కళాకారుడి కోసం
ఓదార్పు దీపం నా పెదాలపై మలుగుతున్నది
దుఃఖగీతం నా నాలుకపై, మనసులో మసలుతున్నది
మట్టిలో కలిసిన బంగారం నీవు.

మనిషి చనిపోయినా యశస్సు మిగుల్తుంది
అతడు ఓ పురాగాధగా జీవిస్తాడు.

*****

# 56. విశ్రాంతి గృహం

మంచులా స్వచ్ఛంగా ఉన్న
శిబిరంలో
ఆరిపోయిన దీపాల ప్రపంచం ఉన్నది.
పదాలు సుగంధ ద్వీపాలు కాగా
దేహాలు
గ్రహాల వేగంతో
కక్ష్యలలో పరిభ్రమిస్తున్నవి.

ఇది పసుపుపచ్చని ఆకుల ఋతువు
శీతల గాలులు విస్తృతంగా వీస్తున్నాయి
ఎక్కడ చూసినా మంచు పేరుకున్నది
మంచు తుంపరల తరంగాల మధ్య
రాత్రి నిద్రిస్తున్నది ఎర్రగులాబితో
నిశ్శబ్దపు ధూళిలో.

*****

# 57. రెండవ ఆకాశం

**1**

మనం వికసించి పరిమళాలు ఎంత వెదజల్లినా,
పరాయి నేలలో ఉదయ సాయంత్రాలకు తెలియదు తేడా!
మాతృభూమిని వదిలి మరొకచోట వలస పక్షులమైపుడు
బందీలుగా ఉన్న బాధ దుఃఖపు గోళంలో పరిభ్రమిస్తుంది.

వేడి రక్తపు పొరల కింద కలలు గడ్డకట్టి ఉంటాయి
ఆకర్షణా గాలానికి లోనై ఆగకుండా వెళ్తాము
చానాళ్లపాటు కాళ్లకింద స్వంత నేల ఉండదు
పైన కనిపించే ఆకాశం గొడుగుగా మారదు.

**2**

ఎగిరిపోయిన పక్షురాలా, వెనక్కి రండి!
రెక్కలకు కలల్ని అతికించుకుని రేపటి కోసం ఎగిరినా,
స్వంత ఇంటి తలుపులు స్వాగతం చెప్పేందుకు వేచి ఉన్నాయి.
రెండవ ఆకాశమెప్పుడూ నీ ఇంటి పైకప్పు కాబోదు.

*****

# 58. అద్దంతో సంభాషణ

ఏం గుసగుసలాడావు గాలితో
దాని బుగ్గలు గులాబీ ఎరుపెక్కాయి,
కలలు నిండిన ముంగురులు
చుట్టూ ఉన్న అద్దాలలో చూసుకుని
గుండె చప్పుడుతోపాటు ఆగి మరల కదిలినందుకా!
ఏమయ్యింది నా చూపురంగూ మారిందీనాడు?

ఏం గుసగుసలాడావు,
నన్ను నేను మరచిపోయి నీ స్వరంలో నిద్రించాను!
ఈ గాఢనిద్ర నుంచి నన్ను మేల్కొలుపు!
నాతో నా సమావేశాన్ని ఎలా ఏర్పాటు చేయగలిగావు?
ఈ కనుల హృదయాల భాష ఎటు దారితీస్తోంది?
ఏమయ్యింది మన మనసులకు?

ఎందుకు నా చిరునవ్వుల మెరుపులు విశ్వవ్యాప్తమవుతున్నాయి?
నేను అడుగులు పెట్టిన ప్రతిచోటా ఈ వర్ణ వికాసమేమిటి?
ఎవరు నా హృదయాన్ని వసంతహేలతో ముంచెత్తింది?
ఈ చీకటి వెలుగుల దాగుడుమూతలాటలో,
ఈ ఆకుపచ్చటి సుతిమెత్తని ప్రపంచంలో,
ఏం గుసగుసలాడావు గాలితో,
దాని బుగ్గలు గులాబీ ఎరుపెక్కాయి?

*****

# 59. వర్ష ఋతువు నృత్యదృశ్యం

కాళ్లకు గజ్జెలు తొడుక్కుని
చెట్ల కొమ్మల్లోకి దిగింది గాలి,
ఎండాకాలపు వేడికి మాడిపోతూ
తలలు వాల్చి ఉన్నాయి శాఖలూ, ఆకులూ-

ఏదో చల్లటి వార్త మోసుకువచ్చింది గాలి
ఆకులు, శాఖలు కరతాళ ధ్వనులు చేసాయి
గాలి కాలిగజ్జెలు గలగలలతో గొంతు కలిపి
వర్ష ఋతువుకు స్వాగతం పలికాయి చెట్లు-

మబ్బులు కాస్త వంగి మాటలు కలిపాయి
గాలి చేలాంచలపు లయబద్ధమైన నాట్యం
పిల్ల తెమ్మెరలతో కలిసి చిన్ని మొక్కల సందడి
కాసేపు పెద్ద సుడిగాలి, కాసేపు చిరు అలజడి-

కుండలు, కలశాలను వంపుతున్నాయి మబ్బులు
ఉరుములు, మెరుపులు వాయిద్యాలు, దీపాలు కాగా,
సంగీత విభావరి మొదలయ్యింది సాయంకాలం,
వానచుక్కలు జల్లుగా, ముసురుగా, కుండపోతగా-

పులకించిన తడినేల పరిమళాలలో
ప్రకృతి మాత స్నానం చేయిస్తోంది
అడవిని, గ్రామాలను, పట్టణాలను, కొండలను-
కాని, ఎక్కడో కానవస్తోంది గాలి కన్నీటి కలవరం.

*****

# 60. రుదాలి

ఓ రుదాలీ, విను!
నేను ఏడవడం మరచిపోయాను
నాకిష్టమైన స్వప్నం మరణించింది
నా తరపున నీవు రోదించాలి.

ఓ రుదాలీ!
నీ చేతిసంచి నిండా కన్నీళ్లు, దుఃఖపు నిట్టూర్పులు
లేడిలా చెంగుచెంగున ఎగిరే ఆర్తనాదాలు
మాయచేసి దుఃఖలోకంలోకి తీసుకువెళ్లే మాటలు.

ఓ రుదాలీ!
నీ చేతిసంచి అడుగున ఉన్నది దుఃఖపు తడి,
దయచేసి నాకు ఇవ్వు ఓ దుఃఖ భాష్పాన్ని, నిట్టూర్పును
నా స్వప్నదేహం పక్కన నన్నుంచి కాస్తసేపు రోదించు.

నేను ఏడవడం మరచిపోయాను.

*****

# 61. సముద్రానికి, తీరానికి మధ్య

ఇక్కడ....
ప్రపంచం అంతమయ్యే అంచున నీవు మొదలవుతావు
ఇక్కడ నుంచి చంద్రుడిని చూస్తే వెన్నెల ఆకుపచ్చగా ఉంటుంది.
నీ కనుల మూలల్ని గుర్తుచేస్తూ...
ఇక్కడ సముద్రంలో సూర్యుడు...
నా హృదయ సముద్రంలో ప్రచోదిస్తున్నపుడు
సముద్ర తీరం నీ చీర అంచులా కానవస్తుంది
అంచుకు ఆ చివర, ఈ చివరకు మధ్య నా ఊపిరి దారం కాగా-

ఇక్కడ...
ఈ ప్రపంచం అంతమయ్యే అంచువద్ద... నీవూ నేనూ
గాలి, నిశ్శబ్దం... నిశ్శబ్దంలో ఊపిరి చప్పుడు...
స్పర్శ పరిమళాలు, కలల జోలపాట, వెన్నెల వర్ణాలు
శతాబ్దాల తళతళలు మెరుస్తున్నా
అనంత జలాల కావలి తీరం వరకూ....
ఎక్కడో ఏదో తెలియని, గుండె తరుక్కుపోయే విషాదం

ఇక్కడ...
ఈ ప్రపంచం అంతమయ్యే అంచువద్ద
నీ ఉనికిలో ప్రవేశించి నిన్ను చూస్తున్నాను
ఇక్కడ వింటున్నాను ఓ మృదు మధుర నాదం
నా హృదయంలో నీకూ నాకూ మధ్య గుసగుసల నీడగా-
ఇక్కడే... ఈ ప్రపంచం అంతమౌతుంది
మనమిద్దరం తిరిగిన చోట...

*****

# 62. నా ప్రియురాలి ఎదుట

నీ మౌన నేత్రాలపై నాదొక ఫిర్యాదున్నది–
వాటి అర్ధస్వప్న అమాయక స్వప్నాలు
నీ కనులలోని దృశ్యాల అంచులకు అల్లికలు నేస్తాయి
నీ అధరాలపై మొగ్గలు నా భావాల దారంపై వికసిస్తాయి.

నీ మౌన అధరాలపై నాదొక ఫిర్యాదున్నది–
నా కవితలను విని నచ్చినా మెచ్చుకోక విచ్చుకోకున్నవి
ఆ క్షణాలలో నీ ఆలోచనలు ఎన్ని రంగులను విరజిమ్మాయో
నీవు తెలివిగా, నిపుణతతో దాచేసావు వాటిని.

నీ మౌన ప్రేమపై నాకొక ఫిర్యాదున్నది–
నీ కనుల అంచుల కావల లోతు తెలియని సముద్రం
అది పొంగి నా గాయపడిన హృదయాన్ని ముంచెత్తుతుందేమో
ఆకుపచ్చని మైదానానికి, ఎడారికి ఉన్న తేడాను చెరిపివేస్తుంది.

ఈ ప్రపంచం, నా ఉనికి నీ సౌందర్యంతో ముడిపెట్టబడి ఉంది
నా కనులు, స్వప్నాలు అన్నీ నీకోసమే,
ఈ మూగ ప్రేమ సయ్యాటలో విరహం నన్ను బాధిస్తున్నది
నీ కనులతో నా ఫిర్యాదును స్వీకరించుము, ప్రియతమా!

*****

# 63. సాయంకాలానికి కొద్దిగా ముందు

సాయంకాలం కావడానికి కొద్దిగా ముందుగా
కలల వృక్షపు ఆకుల మీద
సూర్యకాంతి పూయించింది నారింజ రంగు చిరునవ్వులను
ఆకుపచ్చని గాలి మబ్బుల అంచుకు రేగిపండ్ల రంగు అద్దింది
పాద మంజీరాల సవ్వడుల్లా వానచుక్కలు.

నిన్నటి వరకూ ఆమె లోలోనే దాగివున్న ప్రేమ
రిఫ్రిజిరేటర్ నుంచి బయటకు తీసిన మంచుగడ్డలా
పగుళ్లు చూపుతున్నది సమయం గడచినకొద్దీ
అస్తమయ సూర్యకిరణాలు మొలకెత్తుతున్నవి
ఏడురంగుల అద్దం నుంచీ-

సాయంకాలపు భుజాలపై నుంచి
జారి పడుతున్నవి కాంతిచుక్కలు
కలల చెట్టు కడుపు నుంచీ
వెన్నెల నీలికాంతులు వెలుగులు జిమ్ముతున్నవి-
నా గుండె దడదడా కొట్టుకోసాగింది
అసాధ్యం సుసాధ్యం అవుతున్నందుకు-

*****

# 64. చంద్రుడి ప్రతిబింబం

అలసిన చంద్రుడి కళ్లు లేతబంగరు పసుపు రంగులో
ఒక్కక్షణం ఆగి వెనక్కి తిరిగి చూసాయి క్షితిజరేఖ వేపు
తూర్పు అంచున సూర్యుడి తొలి కిరణాలు,
మంచుతో తడిసిన ఇసుక పచ్చదనాన్ని పంచుకున్నాయి.

గది నాలుగు గోడలకు నిద్రా దుప్పటి కట్టబడింది
నీవు చలువరాతి నేలపై మేలిముసుగులో
జీవితపు అనేక వర్ణాలను ప్రతిఫలిస్తున్నావు
కొద్దిక్షణాల పాటు మనిద్దరి మధ్య మౌనం

నీవు అగ్నిజ్వాలలు మండే గొంతుతో అన్నావు
– నేను అమాయక పవన వీచికను
అతడు ఒక వృక్షంలా నన్ను నాలుగు వేపులా కమ్ముకున్నాడు
చేతుల్లాంటి అతడి కొమ్మల్లో ఇరుక్కుపోయాను
దారం తెగిన గాలిపటంలా!
ఏడాది నిద్రపోయాక కాలపు మంచు నా కనులపై–
ఆ పొరలను తొలగదోసి నా ఉనికికై వెదికాను
అంతరాత్మ, ఊసరవెల్లిలా రంగులు మారుస్తూ
నా కోరికలపై వస్త్రాన్ని కప్పినపుడు
అతడి స్పర్శ చెదపురుగులా ఆ వస్త్రాన్ని తినివేసింది
నేను చెప్పిన ఆ చెట్టు నిజానికి ఓ ఊసరవెల్లి.

కొద్దిక్షణాలు ఆగి నీవడిగావు– 'ఏమిటాలోచిస్తున్నావు?'
నేనన్నాను– 'నీ గుడ్డి కథలోని ఆఖరిఘట్టం గురించి'
నీవన్నావు– 'నేను ఆ ఊసరవెల్లిని వదిలేసి, నా బాల్యాన్ని
నా పాదాలకింద నలిపివేసాను'.

అలా మాట్లాడి, నీవు సిగరెట్టు వెలిగించి,
నిశ్శబ్దపు నూలు వస్త్రాన్ని కప్పుకున్నావు.
హద్దులు లేని నిశ్శబ్దం చాలాసేపు గడ్డకట్టింది,
తలుపుల వద్ద, గోడ పగుళ్లలో
గుండెల మీద, పెదాల మీద చాలాసేపు
అప్పుడు సూర్యకిరణాలు నిశ్శబ్దపు శిలను పగలగొట్టాయి.
నేను గోడకానుకుని కూర్చుంటే నీవు నా ముందు కూర్చున్నావు
నీ అంతర్మథనం మన ఉనికి చలువరాతిపై ప్రతిఫలించింది.

మనిద్దరి మధ్య ఊసరవెల్లి పిడికిలిలో
నలిగిపోయిన గాలిపటం
దాని ఉనికి రంధ్రాల్లో చెదపురుగు జీవంలేని కళ్లు
అద్దాల వెనక మనం నిశ్శబ్దపు వస్త్రం కప్పుకుని,
ఎలా ఆ చెదపురుగును పారవేయాలా అని–
టెలిఫోన్ కూడా రింగ్ అవడం మానివేసింది.

జీవితపు జ్వలించే రోజులలో
కిటికీలు, తలుపుల గుండా కొన్ని సూర్యకిరణాలు
మన మధ్య ఊసరవెల్లి, దాని వంటిపై చెదపురుగులు
జీవం లేని కళ్లతో అద్దాల వెనక నుంచీ చూస్తూ–

ఊసరవెల్లి జీవంలేని కళ్ల నుంచీ
చెదపురుగు మనలనిద్దరినీ చేరుకున్నది
మనం దాచుకోవాలి మన నిద్రలనూ, స్వప్నాలనూ
చెదపురుగుల దాడి నుంచి....
సరే, ఎంతకాలం?

ఊసరవెల్లి సాగుతున్నది తన శవంలో
దాని నేత్రాలు, శిరస్సు, కాళ్లు పెరుగుతున్నాయి పెద్దగా
రక్షకదళం ఎప్పుడొస్తుందో,
రాత్రి సమీపిస్తున్నది గుడ్డిగా, మూగగా, చిక్కగా,
నిశ్శబ్దం దుప్పటికప్పుకుని;
ఎలా ఈ రాత్రి గడుపుతామో!
ఒకవేళ ఈ రాత్రి గండం నుంచీ బయటపడినా
అసహ్యకరమై, ఆకలితో కూడి, చెదలు పట్టిన
రేపటి దాహపురాత్రి మనల్ని మింగకుండా ఉంటుందా!

*****

# 65. వెన్నెల నృత్యం

చంద్రుడు లేని ఓ బాధామయా రాత్రీ!
రక్తం గడ్డకట్టిన నిశ్శబ్దంపై
నల్లటి దుంగలా పడి ఉన్నా వెందుకు?
కిటికీ బయట నిలబడిన నిద్ర కలవరం చెందుతున్నది.
శయ్య మడతలకు కాలం అతుక్కున్నది
దాని దిండుపై చచ్చిన బల్లి,
గది గోడలు ఊపిరి బిగబట్టి నిలబడ్డాయి

ఫోను అద్దంపై అసహాయపు క్షణాల నిశ్శబ్దపు చిత్రం
నేను, నా అస్థిపంజరం నుంచి బయటపడి
నిలబడ్డాను మెట్లమీద.
రాత్రి పాదాలు నా ఆత్మను కొడ్తున్న దెబ్బలకు
లయబద్ధంగా కదుల్తున్నాయి నా కాళ్లూ, కీళ్లూ,
నా ఊపిరి రంపం కోస్తున్నది స్వప్న వృక్షాన్ని పరపరా,
రాళ్లను చుంబిస్తూ నది పోతుంటే,
నాట్యం చేస్తున్నది జిప్సీ రాత్రి.
సుగంధ వాయువీచికల చప్పుడులో జిప్సీరాత్రి
ఉదయపు నుదుటిని స్పృశిస్తున్నది.

టెలిఫోను మోగింది,
నేను మరల దూరాను నా అస్థిపంజరంలోకి,
ఫోనులో నాకు చిరపరిచితమైన స్వరం.
'హలో'.....!
మరల నిశ్శబ్దం కమ్ముకున్నది
రాత్రి బూడిదలోంచి సూర్యుడు ఉదయిస్తున్నాడు
అబద్ధపు నాచును తినివేస్తూ ఎవరో, సత్యాన్వేషణ చేస్తున్నారు.

*****

# 66. నాలుగు రోజులు

## మొదటి రోజు

కళ్ల నుంచి హృదయం వరకూ
ఓ అసహాయ దినం చిక్కుకున్నది బాధల చిత్తడి నేలలో
సంశయాత్మక మబ్బుల ముళ్లపొదల్లో
సూర్యుడు చిక్కుకున్నట్లు.
నిశ్శబ్ద శకలాల చెత్తపై
రవికిరణాలు పేరుకుని చెదురుతున్నాయి
నల్లటితారు నిశ్శబ్దంలో మాడుతున్నవి నగర వీధులు
చెట్ల బెరడు ఊడి, రాలిన ఆకులు, వంపు శాఖలు,
ఆ చెత్తలానే ప్రతి ఇల్లు, ఆఫీసు జనంతో నిండి ఉన్నది
ప్రతిమూలా, కూడలిలో నిల్చున్న అసత్యపు విగ్రహాలు,
వాటి కాళ్ల దగ్గర పడి ఉన్నది స్పృహ తప్పిన నా హృదయం

## రెండవ రోజు

పగటి కాలచక్రం నా భుజాలను కాల్చివేస్తుంటే
నా కళ్ల నుండి జాలువారిన కన్నీళ్లు
గడచిన రోజుల జ్ఞాపకాలను గుర్తుచేస్తున్నాయి.
జీవిత సత్యాలను చెబుతున్నావు సరే,
పర్వతాల ఒడిలో ప్రవహించే నదిని తలపించే
చేలాంచలమున్న ఆమెనెప్పుడైనా చూసావా!
ఆమె వెండి కడియాల్ని తాకి ప్రవహించే నది తెగువను
చూసి ఉండవచ్చు కాని, ఆమె నెరజాణతనం అర్థమయ్యిందా?
నాకు కాంతి కిరణాలు విషపు మొనలను గుచ్చడం కాదు,
ఆమె అబద్ధపు నైజాన్ని విప్పి చెప్పగలవా?

## మూడవ రోజు

ఎంతకూ ముగియదీ రోజు
నా భుజాలను కాల్చి ఛాతీలోకి దిగుతున్నది.
మేలుకున్న నా కనుల నుంచి, ఎండిన గొంతులో నుంచి,
అంతంలేని నెప్పిలా, అడుగు తర్వాత అడుగు వేస్తూ
నా ప్రాణపు లోతుల్లోకి దిగుతున్నది.
నా ఊపిరిలో నిండి, నా రక్తనాళాల్లో ప్రవహించి,
నా శరీరంలోని ప్రతి అణువులో చేరి–
ఎంతకూ ముగియదీ రోజు.

ప్రియతమా, నా బూడిద మట్టిలో కలిసి
ముక్కలైన చంద్రుడి అంచుకు చేరేంత వరకూ!

## నాలుగవ రోజు

ఈ రోజు నీ కనుల నీరు నిండిన రోజు
నా కనులలో ఇసుక మండిన రోజు
మనిద్దరం ఎదురెదురుగా నిలబడి ఉన్నాం
ఒకే దారిలో ప్రయాణిస్తున్న అపరిచితుల్లా
నా నుదుటిపై జ్వలిస్తున్న సూర్యుడు, నీ ఫాలభాగాన వెన్నెల రేడు
నా కళ్లలో నీ క్రూరత్వం, నీ కళ్లలో నా అవమాన చిత్రం.
కాని, ఇది ప్రేమ కాంతిలో శిలలు కరిగే దినం
మాటలు మాయమై నిశ్శబ్దపు గుసగుసల నాట్యం
కస్తూరి పరిమళాలు ఎల్లెడలా కథలాడే కావ్యం
గోడలు, తలుపులు, ద్వారాలు, వీధులలో ఎక్కడో
వెళ్లిపోయే సమయం రాగా పగలు నిట్టూరుస్తున్నది.
కాని, ఈ రోజింకా ముగియలేదు.

*****

# 67. వృశ్చిక అరణ్యం

ఓ వర్ష కీటకమా!
తేళ్లు తిరిగే అడవిని పట్టణంగా కోరుకునేదెవరు?
నీళ్లతో నిండిన మబ్బుల్ని చూసి మేలుకున్నావు నీవు.
ఆర్థిక భవన శాఖలు నరమాంస భక్షక వృక్షాలుగా
మారాయని తెలుసుకోలేకపోయావు.
ఆ పొదల్లో దాగివున్న తేళ్లు
సున్నాతో సున్నా విలువను తెలసుకోవాలనుకుంటున్నాయి.

ఓ వర్ష కీటకమా!
ఆకుపచ్చని దారులమీద;
నీ ప్రయాణం మంచు అదృశ్యమయ్యేంత వరకే,
నీ నెత్తిమీద నింగిలో నల్లమబ్బులున్నాయి
నీళ్లతో నిండి, వేలాడుతున్న స్వప్నాల్లా;

నా హృదయ వీధుల్లో నడుస్తున్న బాటసారీ,
సూర్యుడు అస్తమించేలోపు ఇక్కడ ఆగు,
ద్వేషానికి తనిఖీ కేంద్రం లాంటిది ప్రేమ,
నేను ఆ ప్రదేశానికి ఆఖరి రక్షక భటుడిని.

*****

# 68. నా నిష్క్రమణపై నా కవిత

**1**

సాయంకాలపు గాలి వీస్తున్నది,
అతిప్రయాసతో ఆఖరి వెక్కిళ్లలా!
నీ శిరస్సును నా ఒడిలో ఉంచి
నా పాలిపోయిన కనురెప్పల తెరలను క్రిందికి లాగు!
నా నుదుటిని చుంబించి
నా శరీరంలో ప్రతి అణువునూ పులకింపజేయి
నీ రక్తవర్ణ హస్తాలతో నా శీతల హస్తాలను బతికించు
గడ్డకట్టిన నా పెదాలపై నీ కనులలోని
హరివిల్లును ప్రతిష్ఠించు
సాయంకాలపు గాలి వీచేందుకు ప్రయత్నిస్తున్నది.

**2**

నీ చేతిగోళ్లతో నా ఛాతీని చీల్చివేయి,
నా హృదయంలోకి తొంగిచూడు,
అక్కడ దాచాను నేనెన్నో బాధలను, కేకలను.
నా కన్నీళ్లతో తడిపి వుంచాను వాటిని.
నా స్వప్నాలను నీ బుగ్గల వేడిపై కాసేపు ఉండనిమ్ము
మరణించిన నా దేహంలోకి జీవాన్ని ప్రవహింజేయనీ!

**3**

మరల నా ఛాతీని కుట్టివేయి
నీ ప్రేమ జరీ అంచుతో
ఎందుకంటే సాయంకాలపు గాలి వీచేందుకు ప్రయత్నిస్తున్నది
మన సాయంకాలాలు మార్మిక విషాద గీతాలనాలపిస్తున్నవి
నన్ను దుఃఖోద్విగ్న శవపేటికలో ఉంచు,
దానిపై ప్రతిచోటా నీ పేరును లిఖించు.

**4**

సాయంకాలపు గాలి వీచేందుకు ప్రయత్నిస్తున్నది
శవపేటిక మూతను బిగించు గట్టిగా
నా ముఖాన్ని 'కాబా' వేపు తిప్పు.
సందర్శకులను ఒక వరుసలో నిలబడమను
తకబీర్ చదివి, నా కలలను, కవితలను ఆశీర్వదించనీ
నా ముక్తి కోసం దేవుని ప్రార్థించనీ.

**5**

నా శవపేటికపై మట్టిపోసే సమయమిది.
నా జీవిత ఘట్టాలన్నీ కప్పబడి పోతాయిప్పుడు.
సమాధి గొయ్యిని పూడ్చే పార చప్పుడదిగో
సందర్శకులు వెళ్లిపోతున్నారు ఎవరి దారిన వాళ్లు.
కాసేపైనా తీరిక దొరకని రోజులివి.

అక్కడ మిగిలిందల్లా గొయ్యి పూడ్చేవాళ్లు
కొన్ని కలలు, ఆశీస్సులు, నా కవితలు
చీకటి పడబోతున్నది కొద్దిసేపటిలో
నేను వీడ్కోలు చెప్పాల్సిన సమయం.
వీలైతే ఒక్కసారి శవపేటిక తలుపులు తెరువు,
నీ తడి పెదాలతో క్షణాల తారలను ముద్రించు
నా నుదుటిపై, కళ్లపై, పెదాలపై.
ఈ శీతల సమాధిలో ఆ తారలు మెరుస్తుంటాయి.
మరల నేను పునర్జన్మించేంత వరకూ–

*****

# 69. చెట్టు

ఓ పవిత్ర అశ్వత్థ వృక్షమా!
నీ ఊడల వెలుగులో ఎంతో ప్రశాంతత.
తల్లి ఒడి అంత చల్లదనం నీ నీడలో.
ఏదో మార్మికత దాగి ఉంది నీవున్న చోట.
నిన్ను చుట్టుకున్న గాలిలో మేలుకున్నది ఉదయం.

మధ్యాహ్నపు నిశ్శబ్దంలో గాలి, ఊయలలూగుతున్నది నీ ఊడలలో
నీ మడమలను తాకుతున్న చెరువు నీటితో, సయ్యాటలాడుతున్నది.
నీ ఆకుపచ్చని ఆకులకున్న పచ్చటి మచ్చలు చెబుతున్నవి
దుఃఖానికీ, సంతోషానికి మధ్య ఉన్న రహస్యాలను,
చీకటి రాత్రులలో తారలు చంద్రుడు నీ ఒడిలో సేదదీరుతున్నవి

నీ నీడలో జ్ఞానకాంతులను పొందారు ఎందరో మతప్రవక్తలు,
తమ ఆత్మలను పరిశుద్ధపరచుకుని మరింత ప్రకాశవంతులైనారు
వారు సత్య కిరణాలను దర్శించారు మబ్బుల జల్లెడ గుండా!
ఓ వటవృక్షమా! ఏమైనవా అపురూప జ్ఞానకాంతులు?
ఏమైనారు ఆ మహాపురుషులు, జ్ఞానులు, సాధు సజ్జనులు?

*****

# 70. అనుమానాల కతీతంగా

## (నా స్వంత ఆలోచనలను ధ్వంసం చేయడం ద్వారా నేను దేవుని కనుగొన్నాను -హజరత్ ఆలి కరీముల్లా-వర్ఘు)

పర్వత ప్రపంచపు శిఖరాలపై
వివిధ వర్ణాల ఉదయ, సాయంత్రాలు
చుట్టూరా అద్దాల సముద్రం.
నా దేహం విస్తరించింది అరణ్యంలా
అంచుల వరకూ ప్రతిబింబమై
క్షణాల రంధ్రాల్లోకి చొచ్చుకుపోయింది.
నా వదనంలో శిలల్లాంటి నేత్రాలు
కాలుతున్న కోరికల దృశ్యాలు
సంతానోత్పత్తి ఆఖరి లక్ష్యంగా
కొత్తతరంకై ఆరాటపు మొగ్గలు, పూలు,
కాయలు, రాలిపోవడం, మరణం.
నా కోరికల నేల సారవంతమైనది
నా ఊపిరి పొగతో నిర్మితమై దృశ్యాలు,
అంతరాత్మ మేఘవర్షానికి శాంతించిన అగ్నిజ్వాలలు,
ఆలోచనలు విత్తులై అన్నిదిక్కులకూ వెదజల్లబడినాయి
వెలుగును అన్వేషిస్తూ తరచుగా వేదనల ప్రార్థనలు
ఏడు తెరల వెనుక వెలుగుతున్న దీపాల ముందు
నేనొక్క ఎర్రటి పొగమంచు బిందువును.
నాకర్థమయ్యింది ఆకాశంలో విస్తరించిన రాత్రిలోని
చీకటిని చీల్చుకుంటూ వెళ్తున్న చంద్రుడు నా ఉనికి అని,

**2**

సీతాకోక చిలుకల రెక్కల్లా మృదువుగా,
కాంతివంతమైనవి కావు నా చేతులు.
అలిఫ్ లైలా వెలుగులో ఎన్నుకున్నాయి తీరాలు.
సముద్రం వాగ్దానం చేసింది తెరచాపలేని నావల దీపాలను,
ఉదయపు సువాసనలను విరజిమ్మే దీవులను.

నల్లటి జలాలపై నా తొలిమాట సత్యద్వీపమై
నేను వటవృక్షపు నీడ నుంచి బయటకు వచ్చాను.
రూపం లేని కాలపు దారులలో విస్తరించిన ఇసుక తీరాన
వంచనా వాయు తరంగాలు నన్ను చుట్టుముట్టాయి ఉవ్వెత్తుకి.

ఆగివున్న రక్తంలో ప్రవహించిన తొలి జీవనది నా రెండవ మాట.
అలలు అలలుగా కదుల్తున్న పొగమంచు తెరలలో
నేను దర్శించాను మృత్యు అధ్యాయాలను.
సముద్రపు అడుగున నాకు కానవచ్చింది నా ఉనికి.

గందరగోళపు పెను అలల తాకిడికి 'పోషణ' నేర్చుకున్నాను
మిణుకు మిణుకుమనే దీపాల్లా, అలలపై తేలియాడే తామరాకుల్లా-
ఉన్నపుడు, నాకు కానవచ్చాయి ప్రక్షాళనా లోకపు సరిహద్దులు
ఆ ప్రయానంలో నాకు తెలిసివచ్చాయి నా కాళ్లకున్న శృంఖలాలు

ప్రేమ నుంచి వేరు చేయబడడమనేది నా మూడవ మాట
హృదయపు అగ్నిపర్వతం బద్దలవుతున్నపుడు
ప్రేమకు కోరికకు మధ్య తేడా అర్థమయ్యింది.
శతాబ్దాలుగా వీచిన గాలిలో ఎండుతున్న గులాబిలా
ప్రేమకై తహతహలాడాను పోగొట్టుకున్న సౌందర్యాన్ని పొందేందుకు

మానవ ఉనికి రహస్యం వెలుగు అని గ్రహించాక,
అన్వేషణ అంతా కాలపు అంచుపై వెలుగునీడల మధ్యన.
నేల చిక్కుకున్నది కత్తి అంచు చివర మిగిలిన మాంసపు ముక్కల్లా
నీరు, ఎండ, తారలు, చంద్రుడు, సూర్యుడు, కాల ప్రదేశాలు
సముద్రాలు పగిలిన అద్దం ముక్కల్లా

ఎడారుల్లో గుర్రపుడెక్కల చప్పుడు, గుండెచప్పుడు,
బల్లేల చివర రక్తపు మరకలు, కాలపు క్షణాలు,
ఇవేనా నాగరికతా చిహ్నాలు, నిలువెత్తు నిదర్శనాలు?
ఓ మహాశక్తివంతుడవైన దైవమా, కరుణామయా?
ఈ మానవుల పెదాలపై, నాలుకపై దైవభక్తి పదాలను ముద్రించు.

## 3

లంగర్లు ఎత్తబడగానే నావలు కదిలాయి,
యంత్ర నగరులు, మంత్ర నగరులు నాగరికత సిరులు,
ఒకప్పటి రక్షణ కరువైనట్లు, కలలు చెదరినట్లు
యుద్ధాల పొగమంచులో తీరాల జాడ కానరాదు
ఎగిరే పావురాలు, పిచ్చుకలను తుపాకిగుళ్లు గాయపరుస్తున్నవి.

పావురాల రక్తంతో నా చేతులు, నేల ఎర్రబడినాయి,
ప్రేమ గాయబడితే స్రవించే దుఃఖపు రంగు ఏమిటి?
వేదనాపూరిత అగ్నిపర్వత విస్ఫోటనంలో ప్రవహించే లావా,
క్షణాలను భయకంపితం చేసి, యుగాలుగా భ్రమింపచేస్తున్నది.
నా కోసం ఎదురుచూస్తున్నదెవరు ఆ ఆవలి తీరాన?

ఓ వేటగాడా! నేను దాగున్నాను నేలలో,
నా ఆలోచనలు ఈ వృక్షాలు,
నా మాటల దీవులు నా ఉనికి రూపాలు.
లోపలి, బయట లోకాలలో నేను చేసానెన్నెన్నో యాత్రలు,
అనేక తరాలను, అనేక తీరాలను దాటినా తృప్తి లేదు.
ఎక్కడో ఏదో వెలితి. హృదయంలో శూన్య ప్రదేశం.
ఈ చీకటిరాత్రి అడవిలో మిణుగురు పురుగు వెలుగు
ఆ క్షీరకాంతి చుట్టూరా వేలాది పగిలిన అద్దపు శకలాలు.
నా దేహపు పై పందిరి ముక్కలు కాగా అస్థిరతా భావనలు
ప్రేమ లోపించిన ప్రపంచంలో
ఎటు చూసినా అనంత అనిశ్చిత స్థితి.
దానిలోనే, ఆ శూన్యంలోనే
అపార కరుణామయుడు, అనంత శక్తివంతుడు
అడుగో, భగవానుడు!

*****

# అయూబ్ ఖవార్



పాకిస్తాన్‌లోని సమకాలీన కవులలో లబ్ధప్రతిష్ఠుడు, PTV పాకిస్తాన్ టెలివిజన్‌లో ప్రొడ్యూసర్‌గా, డైరెక్టర్‌గా అనేక డ్రామా సీరియల్సు, నాటకాలు, క్విజ్‌షోలు, రియాలిటీ షోలు, టాక్‌షోలు అందించిన ముహమ్మద్ అయూబ్ ఖాన్ ఖవార్ 12 అక్టోబర్, 1948 నాడు జన్మించాడు. 1974లో కరాచీ విశ్వవిద్యాలయం నుంచి లిటరేచర్‌లో మాస్టర్స్ డిగ్రీ తీసుకున్నాడు. పంజాబ్‌లోని ఛక్వాల్ జిల్లాలో అతడు తన బాల్యాన్ని గడిపాడు. 2005లో రిటైర్ అయినాక Geo TVలో సీనియర్ ఎక్సిక్యూటివ్ ప్రొడ్యూసర్, డైరెక్టర్‌గా పని చేసినాడు. పాకిస్తాన్ జాతీయగీతాన్ని 40 మంది గాయకులతో పాడించి చరిత్ర సృష్టించాడు. The Message అనే సినిమాను ఇంగ్లీషు నుంచి ఉర్దూలోకి పునర్నిర్మించాడు.

'మజాక్ రాత్' అనే హాస్య ప్రధాన కార్యక్రమం 2013 నుంచి ప్రసార మవుతున్నది అయూబ్ ఖవార్ సారథ్యంలో. ప్రముఖ రచయితల కథలకు దృశ్య రూపాన్నిచ్చి ఎంతో పేరు తెచ్చుకున్నాడు. సినిమాలకు, టెలి డ్రామాలకు, థీమ్‌సాంగ్స్, పాటలు వ్రాసినాడు అయూబ్ ఖవార్.

2013-2014లో Pride of Performance Award తో పాకిస్తాన్ ప్రభుత్వం అయూబ్ ఖవార్‌ను సత్కరించింది. PTV నేషనల్ అవార్డులు, గ్రాడ్యుయేట్, బొలన్, నిగార్ అవార్డులు అనేకం అతడిని వరించాయి. చైనాలో 2013 - Poet Laureate Award తో సోఫీ చెన్ కవయిత్రి అయూబ్ ఖవార్‌ను గౌరవించింది.

గుల్-యి-మౌసమ్-యి-ఖాజాన్ (1992), తుమ్హో జానేకీ జల్దీ (1998), బహుత్ కుఛ్ ఖోగయాహై (2009), మొహబ్బత్‌కీ కితాబ్ (2012), Symphony and other Poems (Translated into English by Muhammad Shanazar - 2016) ఇవి అయూబ్ ఖవార్ ప్రసిద్ధ రచనలు. దాదాపు 35 అవార్డులు పొందిన

అయూబ్ ఖవార్, ఉర్దూ భాషలో గొప్ప రచనలు చేసిన వారి కథలు, కవితలను నాటకరూపంలోకి మార్చి టెలివిజన్‌లో ప్రసారం చేసినాడు. వారిలో అహమద్ నదీమ్ ఖాస్మి, అష్ఫాక్ అహమద్, ఇంతిజార్ హుస్సేన్, గులామ్ అబ్బాస్, సాదత్ హసన్ మాంటొ, బనొ ఖుత్సియా ఖదీజా మస్తూర్, హాజీరా మస్రూర్, అబ్దుల్లా హుస్సేన్, గుల్జార్‌లు ముఖ్యులు.

అయూబ్ ఖవార్ కవితలలో ఉర్దూ గజల్ల సౌందర్యం అద్భుతమైన మెటాఫర్లు, మనసును వెంటాడే పదబంధాలు, ప్రియురాలి చేలాంచలపు స్పర్శ తగిలి ప్రియుడి హృదయం ఉప్పొంగగా వెలువడే ఉద్వేగ పరిమళాలు, చక్కటి శృతి లయలతో కూడిన వాక్య విన్యాసాలు చదువరుల మనసులపై గాఢ ముద్ర వేస్తాయి. కవిత్వంపై అతడికున్న ప్రేమ ప్రతి కవితలోనూ తొణికిసలాడుతూ వివిధ రాగాలను వర్ణాలను ప్రతిఫలించేలా కాంతులీనుతాయి.

*****

# Ayub Khawar



Ayub Khawar is one of the most renowned contemporary poets from Pakistan, his family name is Muhammad Ayub Khan. He was born in District Chakwal (Punjab) on 12th October, 1948. He got his early education from the local school. He did his Master Degree in Urdu Literature from Karachi University in 1974.

The detail of Ayub Khawar's contribution to Urdu poetry and production of PTV programs sa a playwright, producer, director of TV commercial drama,specially off beat and thought provoking drama, serials, series, long plays, literary programs, music shows, talk shows, quiz shows and reality shoes since for a long time.

He worked in PTV as Producer, Director and Playwright of drama serials, series, and long plays. He also produced quiz shows and got retirement in 2005. In reward of his huge contribution he was bestowed several awards like PTV National Awards, Graduate Awards, Bolan Awards, Nigaar Awards, Lux Style Awards and Life time Asian Media Award, Upon his remarkable services for TV drama industry from all over the country.

In the year 2005 He joined GEO TV as the Head of the drama section and changed the ingredients of Indian soup with the realistic approach according to our own social setup.

During his service tenure He managed urdu dubbing of the world fame Islamic film "THE MESSAGE" in to Urdu Lanauge, which is still been telecast every year during the month of Ramdan.

In geo tv an other memorable project of Ayub-khawar is "NATIONAL ENTHEM OF PAKISTAN."He revamped, National Anthem of Pakistan under the banner of GEO TV, Amongst more than 40 well known singers for the first time in history of Pakistan.

In the year 2013-2014, He was Awarded "PRIDE OF PERFORMANCE AWARD"from the government of Pakistan,when

he joined DUNYA TV as the project Head of the most popular program “MAZAQRAT” this program is still on air.

Ayub khawar basically a born poet. He started writing poetry when he was in class six. During college, university time he got fame as a well-known, young poet of Karachi. Now he have five collections of his poetry in 2016-17 two of them were translated in English,with THE tittle, “SYMPHONY AND OTHER POEMS” and “LOVE IN THE FIST OF TERRORISM.”

During last three, four years the translation of his poetry spreaded all over the world through Facebook.

He has been awarded “CROSS OF PEACE 2016” and “STARS OF THE WORLD 2017” by The World Union of Poets. “ICON OF PEACE AWARD 2017” by The World Institute of Peace Nigeria and Naji Naman’s Literary Honour prize 2017 Naji Naman’s Foundation for Gratis Culture (FGC) Lebenon and the award Best Poet Of 2017 by the “International poetry translation and research center CHONGQING China”. Moreover, his poem “A Cry of a Syrian Child “was also acclaimed and nominated by the “Different Truths” and won Editor’s Choice Award For The Peace Anthology. The Last Of 2017 award is, ‘World Laureate in Literature-2017’ awarded by World Nations Writers’ Union, Kazakhstan, on 26th independence anniversary.Till now he received almost 35 awards from the different literary forums of the world.

As a poet his work included Gul-e-Mausam-E-Khizaan (1992 First Edition), Tumhain Janay Ki Jaldi Thi (1998 First Edition), Bohat Kuch Kho Gaya Hai (2009 First Edition), Mohabbat Ki Kitab (2012 First Edition), and Symphony And Other Poems (selected poems translated from Urdu to English 2016) “Muhabbyt ki kitab” translated and published in 2017,18.

Ayub khawar is really a well-known multidimensional personality of literature and electronic media of Pakistan.

His professional career led him to work at different PTV Stations throughout Pakistan. Being one of the most innovative producers, he transformed short stories of the very prominent and stalwart epoch making literacy figures of the country into a very potent

dramatic format and they were presented on PTV and other channels; consequently his efforts as a producer engendered a very positive trend that the viewers who had disconnected themselves from urdu fiction again inclined to book-reading. Among those whose works were converted into dramatic format and appreciated in the sub-continent, were Ahmed Nadeem Qasmi, Ashfaq Ahmed, Intizar Hussain, Ghulam Abass, Sa'adat Hassan Manto, Bano Qutsia, Khadija Mastoor, Hajira Masroor, Abdullah Hussain and Gulzar (the indian short story writer and famous film director and lyricist)

Along Ayub Khawar's creativity, he has a unique approach towards writing lyrics for feature films and theme songs for TV drama. Ayub Khawar's SYMPHONY AND OTHER POEMS is an English version of his poems selected from his books mentioned above.These poems have been translated into English by Muhammad Shanazar:

His book "MUHABBET KI KITAB" is translated by Muhammad Shanazar and Sunia javed, which is a romantic screenplay of a film in the farm of poetry. The tittle of this book is "LOVE IS IN THE FIST OF TERRORISM" These both books of Ayub Khawar published by Sunita Paul through Aabbs publications India. The poetry of Ayub Khawar spreaded on electronic poetry groups and got international recognition within the very short time of 4 years. Now he has round about 30 awards for his poetic work from all over the world. We can easily say that he is one of the few Pakistani poets who opened the new doors of recognition for them in English speaking countries of the western world across the globe.

In the couple these few years, as the international poet, the popularity of his book "LOVE IN THE FIST OF TERRORISM"got great reputation as in the result of this repute the renowned publisher Dr. Anwaar Nasir is now going to publish its 2nd edition" LOVE IN THE FIST OF TERRORISM"Which is coming soon.

Compiled by

**SUNIA JAVED**

LAHORE



# Maria A. Miraglia (ITALY)

**Educationist, Poet, Translator, Essayist and Peace Activist.**

Dr Maria Miraglia is a founding member and Literary Director of the Italian Cultural Association Pablo Neruda, honorary member of Nationes Unidas de las Letras, Columbia; Presidente de la Organization Mundial de los Trovatores, Chile; Director cum Chief Executive Office for Vibes-India, Vice President of IWA Bodgani, Kossovo; member of several international editorial boards.

## Maria A. Miraglia about Ayub Khawar

Ayub Khawar is a contemporary Pakistani poet for long on the scene of the international literature where he has gained a prominent place thanks to his work. His poems in Urdu, collected in numerous anthologies, have been translated

Into many languages which have contributed to the spreading his fame beyond the borders of his country

He has received national and international prizes and awards including Stars of the World by the World Union or Poets; Icon of Peace Award by the World Institute of Peace, Nigeria; the Naji Naman's Literary Honor Prize By Naji Naman's Foundation, Lebanon and many more.

I myself had the pleasure and honour of meeting Ayub Khawar in Xi'an, China where he was invited to receive the World Poet Laureate Award by Pentasi B 2019 China World Poetry Festival along with Sophy Chen World Poetry Award.

Ayub's poetry is full of images, descriptions that I could compare to watercolours by famous artists. When reading his verses, it seems, at times, you are at his side following his same mental paths, that you are the actor of the scene that the poet is depicting. Ayub is also the poet of love that he describes with delicate touches, I would dare to say with respect and great sensitivity. But the Pakistani poet does not neglect to look around, to observe and grasp the dynamics of human events to draw his considerations from them. To urge the reader to reflect, to better understand the reality around.

Isn't this also a poet's task? Well, Ayub absolves it in full with a clear style, with a meticulous choice of the word that gives rhythm to the verse.

Reading his poems is pleasant and instructive. He surely deserves to be counted among the best contemporary poets who inhabit the Olympus of contemporary literature.



## Dr. LANKA SIVA RAMA PRASAD

M.B.B.S; M.S. GENERAL SURGERY
M.Ch. CARDIOTHORACIC SURGERY
Fellow in VASCULAR SURGERY
Post graduate Diplomate in Human Rights
Post graduate Diplomate in Television Production
Cell animation Specialist- Heart Animation Academy
Computer Animation Specialist- Pentafour- Chennai
Web Engineer and Web Designer- Web City- Hyderabad
Fellow of Indo- Asian Poetry Society
Founder of Writer's Corner / Srijana Lokam
Columnist - Andhra Jyothi (Nivedana)
Founder of Waves (Warangal Aids Voluntary Educational Society)

### I. తెలుగు కవిత్వం – Poetry (Telugu)

1. ఆల్కెమీ – Alchemy
2. వానమబ్బుల కాంతిఖడ్గం – Vaana Mabbula Kanthi Khadgam
3. టీకప్పులో తుఫాన్ – Tea Kappulo Toofan
4. తంగేటి జున్ను – Tangeti Junnu
5. కర్కాటకం – Karakatakam (Cancer)
6. ఒక సరస్సు–అనేక హంసలు – Oka Sarassu – Aneka Hamsalu
7. మరణశాసనం – Marana Saasanam
8. శ్రీ లలితా సహస్రనామ స్తోత్రం – Sri Lalitha Sahasranama Stotram
9. కుయ్యో–మొర్రో శతకం – Kuyyo – Morro Satakam
10. భైరవ శతకం – Bhairava Satakam
11. కోవిడ్–19 ప్యారడీలు – Covid-19 Parodies
12. గాయపడిన జింక పిలుపు – Gayapadina Jinka Pilupu
13. మహావాక్యం – Mahavaakyam
14. కుంకుమ భరిణె – Kukum Bharine

### II. Poetry (English)

1. Shades
2. The Twilight Zone
3. My Poem is My Birth Certificate
4. The Pendulum Clock, The Gramophone, the pen and the type writer
5. The Vigilance Whistle!
6. How to Cook a Delicious Poem
7. Windows and Apples
8. The Guerdon of Poesy
9. The Haste Land

10. Bees Need No Invitation When Flowers Bloom...
11. Poetravelogue
12. Wow- Supercalifragilisticexpialidocious
13. The Lost Songs of a Lone Traveler!
14. Che Guevara
15. Coffee - Poems
16. The Tortured Artist
17. Yuddhopanishad (The Upanishad of War)
18. The Making of Mahatma - (Collector's Edition)
19. An Epic of Kashmir
20. The Legend of Lady Yang Guifei- China
21. Tjukurpa- (Australian aboriginal stories- poetry) Dream Time - Every When)
22. Trident (Love, War and Peace) along with Maria Miraglia, Ayubkhawar
23. Journey to Manasa Sarovar
24. Prima ballerina- Roberta di Lara
25. The Casket of Vermilion- The legend of Sammakka- Sarakka
26. Penning with Penguins (Antarctica)

**III. కథలు-నవలలు-వ్యాసాలు (తెలుగు) - Stories, Novels, Essays... (Telugu)**

1. కత్తి అంచుపై – నాయిర్ కథలు – Katti Anchupai (Noir Stories)
2. కరోనా కత్తిఅంచుపై – నాయిర్ కథలు (Noir Stories)
3. ఛుప్ కె ఛుప్ కె – స్త్రీల వ్యాధుల కథలు (Woman Diseases)
4. కథలు-కవితలు - Kathalu – kavitalu
5. ప్రపంచ ప్రసిద్ధ కథలు – World Famous Stories
6. అక్షరార్చన – Aksharararchana (philosophical essays)
7. దీప నిర్వాణ గంధం (మృత్యువు) – Deepa Nirvana Gandham (Death)
8. స్వప్నశాస్త్రం-1 – Swapna Sastram (Dreams-1)
9. స్వప్నశాస్త్రం-2 –కలలు-పీడకలలు – Kalalu-PeedaKalalu (Dreams-2)
10. సంఖ్యాశాస్త్రం – Sankhya Sastram (Numerology)
11. డాక్టర్ జయదేవ్ కార్టూన్లు – Dr. Jayadev Cartoons
12. సత్యాన్వేషణలో – నవల – In Search of Truth (Novel)
13. జీనోమ్ – నవల – Genome (Biotechnology Novel)
14. కోవిడ్-19 – నవల – COVID-19 - Biotechnology Novel
15. వైరసులు-వాక్సీనులు – నవల – VIRUSES – VACCINES
16. అయిదో అశ్వికుడు – నవల – The fifth horseman

17. డాక్టర్ విక్రమార్క-కరోనా బేతాళ కథలు (Corona Stories)
18. ప్రపంచ రాజకీయ సింహాసన ద్వాత్రింశిక - 32 కథలు
19. ప్రపంచతంత్ర కథలు - Prapanchatanthra Kathalu

## IV. అనువాదాలు - ఇంగ్లీషు నుంచి తెలుగులోకి
## Classics (English to Telugu)

### గ్రీకు సాహిత్యం (Greek Literature)

1. ఇలియాడ్ - Iliad (Homer)
2. ఒడిస్సీ - Odyssey (Homer)-
3. ఎపిక్ సైకిల్ - Epic Cycle (Homer
4. ఎడిపస్ రెక్స్ - Oedipus Rex- Sophocles
5. ఏంటిగోని - Antigone-- Sophocles-
6. ది ట్రోజన్ విమెన్ - The Trojan Women- Euripides
7. శాఫో కవిత్వం - The Poems of Sappho-
8. ఇది విలువైనది - The Axion Esti (Odysseus Elytis)
9. సెంచరీ ఆఫ్ లవ్ - Century of Love (Roula Pollard)

### లాటిన్ సాహిత్యం (Latin Literature)

1. ఈనీడ్-వర్జిల్ - Aeneid (Virgil)
2. డివైన్ కామెడీ - డాంటే - Divine Comedy (Dante)

### జర్మన్ సాహిత్యం (German Literature)

1. ఆత్మను అమ్మిన మానవుడు - Faust - Goethe
2. కాలి నడకన ఆర్కాడియాకు - Barefoot to Arcadia - Aprilia Zank

### నార్డిక్ సాహిత్యం (Nordic Literature)

1. పెద్దవ్వ చెప్పిన కథలు - Poetic Eddas

### సుమేరియన్ సాహిత్యం (Sumerian Literature)

1. గిల్గామేష్ చరిత్ర - The Epic of Gilgamesh
2. ఇనాన్నా - Inanna

### ఫ్రెంచి సాహిత్యం (French Literature)

1. ఫ్రెంచి కవిత్వం - French Poetry
2. కంటక పుష్పాలు - Le Flures du Mal-- Charles Baudelaire

### పర్షియన్ సాహిత్యం (Persian Literature)

1. జరాతుష్ట్రుడి గాథలు - Zoroster- Gathas
2. మస్నవి-1 జలాలుద్దీన్ రూమి - Masnavi- Rumi
3. మస్నవి-2 జలాలుద్దీన్ రూమి - Masnavi- Rumi

4. మస్నవి–3 జలాలుద్దీన్ రూమి - Masnavi- Rumi
5. మస్నవి–4 జలాలుద్దీన్ రూమి - Masnavi- Rumi
6. మస్నవి–5 జలాలుద్దీన్ రూమి - Masnavi- Rumi
7. మస్నవి–6 జలాలుద్దీన్ రూమి - Masnavi- Rumi
8. పక్షుల సభ – ఫరీదుద్దీన్ అత్తర్ – Birds Conference - Attar
9. మధుశాల – రుబాయిలు – Omar Khayyam

**రష్యన్ సాహిత్యం (Russian Literature)**

1. రసధుని – Russian Poetry

**మెక్సికన్ సాహిత్యం (Mexican Literature)**

1. మెక్సికన్ సాహిత్యం – Mexican Poetry

**లాటిన్ అమెరికన్ సాహిత్యం (Latin American Literature)**

1. లాటిన్ అమెరికన్ కవిత్వం – Latin American Poetry - Part-1

**స్పానిష్ సాహిత్యం (Spanish Literature)**

1. పాబ్లో నెరుడా కవిత్వం – Pablo Neruda Poetry
2. ప్రేమ–మృత్యువు – Love-Death - Frederick Garcia Lorca

**టర్కీ సాహిత్యం (Turkey Literature)**

1. టర్కీ కవిత్వం – దివాన్ కవిత్వం – Turkish Poetry
2. బోనులో సింహం – నజీమ్ హిక్మెత్ – Nazim Hikmet Poetry

**తమిళ సాహిత్యం (Tamil Literature)**

1. శిలప్పదికారం – Silappadikaram - Illango Adigal
2. మణిమేఖల – Manimekhala - Sattanar
3. తమిళ సరస్వతి అందెల రవళి – Sangam Poetry

**కాశ్మీరీ సాహిత్యం (Kashmir Literature)**

1. లల్లాదేవి వాక్కులు – Lal Ded - Vakhs

**హిందీ సాహిత్యం (Hindi Literature)**

1. మధుశాల – Madhusala- Harivams Roy Bachchan

**ఉర్దూ సాహిత్యం (Urdu Literature)**

1. గాలిబ్ గీతమాలిక – Ghalib Ghazals

**పోలండ్ సాహిత్యం (Poland Literature)**

1. పోలండ్ కవిత్వం – Ten Color Rainbow - The Poems from Poland (Bilingual)
2. తొలి వాన కురిసిన తరువాత.... Jak Ziemia Po PierwszymDeszezu

3. క్షణాలు – Moments - AlicjaKubreska
4. అంతరించిన దీపాల ప్రపంచం – The World of Extinct Lamps - Izabela Zubko
5. పవిత్ర త్రిమూర్తిత్వం – Izabela Zubko - The Holy Trinity
6. హైకూలు – Krzysztof Kokot - Around the Haiku
7. జీవిత రహస్యాలు – Juliusz Erazm Bolek - The Secrets of Life - A Calendar in verse
8. అయిదవ ఋతువు – Agnieszka Jarzebowska - The Fifth Season
9. నీలి నిరీక్షణ – Bozena Helena Mazur-Nowak's - Blue Longing
10. (కాదు) నా కవిత – Alicja Kuberska's (Not) My Poem (Telugu)
11. సంచార గాయని – I am a Troubador - Renata Cygan

**చైనా సాహిత్యం (China Literature)**

1. మూడు రంగుల కుంచె – China Classical Poetry
2. యాంగ్ గ్యుఫీ కథ – The Legend of Lady Yang Guifei

**తైవాన్ సాహిత్యం (Taiwan Literature)**

1. తైవాన్ ఆడపడుచు – Tayouan Pai Pai- Yaw-Chin Fang

**ఈజిప్ట్ సాహిత్యం (Egypt Literature)**

1. ప్రాచీన ఈజిప్ట్ గాథలు – Ancient Egypt Stories
2. పరమాత్మునిలో ఐక్యమవుదాం – Lets be one in The One - George Onsy

**ఫిలిప్పీన్స్ సాహిత్యం (Philippines Literature)**

1. పదివేల పంక్తులు – Ten Thousand Lines - Edwin Cordevilla
2. ఈడెన్ పూల వికాసం – Eden Blooms- Eden S. Trinidad
3. ఫిలిప్పీన్స్ జానపద గాథలు – Philippines Folk Tales

**ఆస్ట్రేలియా సాహిత్యం (Australia Literature)**

1. చిరుగాలి నా ప్రేమికుడు – The Wind My Lover- Ade C. Manila
2. నా లోపలి నిరీక్షణ – The Inner Quiet - Deepa Chandran Ram

**ఘనా సాహిత్యం (Ghana Literature)**

1. జీవితానికి అసలైన అర్థం – The Real Meaning of Life - Dr. Rashid Pelpuo

**మొరాకో సాహిత్యం (Morocco Literature)**

1. దీర్ఘ రెక్కల శ్వాస – The Long-Winged Breath- Oulaya Drissiel Bouzadi

**లెబనాన్ సాహిత్యం (Lebanon Literature)**

1. నాజీనామన్ కవిత్వం – Naji Naaman Poetry

**బ్రూనై సాహిత్యం (Brunei Literature)**

1. సున్నిత హస్తాలు – Smooth Hands- Sosonjan A. Khan

**మలేషియా సాహిత్యం (Malaysia Literature)**

1. ఆణిముత్యాలు – Pearls of Wisdom- Pramila Khadun

**కెనడా సాహిత్యం (Canada Literature)**

1. అలలపై స్వారీ – Riding the Tide- Ashok Bhargava

**ఇటాలియన్ సాహిత్యం (Italian Literature)**

1. గులాబీ మేఘాల గ్రహలోకం – The Planet of Pink Clouds - Sergio Camellini
2. నాట్యం చేసే గాలులు – Dancing Winds- Maria Miraglia

**నేపాల్ సాహిత్యం (Nepal Literature)**

1. సూర్యరశ్మి – Sun Shower- Krishna Prasai

**పాకిస్తాన్ సాహిత్యం (Pakistan Literature)**

1. స్వర సమ్మేళనం – Symphony and Other Poems - Ayub Khawar

**ఆంగ్ల సాహిత్యం (English Literature)**

1. పారడైస్ లాస్ట్ – Paradise Lost - John Milton
2. పారడైస్ రిగెయిన్డ్ – Paradise Regained - John Milton
3. తీర్థయాత్రికుని ప్రగతి – Pilgrim's Progress - John Bunyan
4. జీవితం – Emily Dickinson Poetry - Part I
5. ప్రేమ – Emily Dickinson Poetry - Part II
6. ప్రకృతి – Emily Dickinson Poetry - Part III
7. కాలము – శాశ్వతత్వము – Emily Dickinson Poetry - Part IV
8. ఒంటరి జాగిలం – Emily Dickinson Poetry - Part V
9. విలియం బ్లేక్ కవిత్వం – William Blake Poetry
10. టి.ఎస్. ఎలియట్ కవిత్వం – T.S. Eliot Poetry
11. నాందేవ్ ధసాల్ కవిత్వం – NamdeoDhasal Poetry
12. జలపాతం – Jalapatam (Eighteen English Poets)
13. డబ్బు మనిషి – DabbuManishi (Money Poetry)
14. శాంతియుద్ధం – Santi Yuddham (War-Peace)
15. మధుశాల – Rubaiyat- Edward Fitzgerald
16. సౌగంధిక – Sougandhika (Master Poems in English-1)
17. తూర్పు–పడమర (Master Poems in English-2)
18. ప్రేమ కురిసిన వేళలో... (Master Poems in English-3)
19. వాళ్ళు ముగ్గురూ (Master Poems in English-4)
20. అలనాటి కొత్తగాలి (Master Poems in English-5)

21. మంచు తుఫాన్ (Master Poems in English-6)
22. ఎండా–వానా (Master Poems in English-7)
23. పిల్లనగ్రోవి పిలుపు (Master Poems in English-8)
24. అల్లంత దూరాన ఆ పాట వినవచ్చె (Master Poems in English-9)
25. నాలుగు దిక్కులు (Master Poems in English-10)
26. దివ్య వస్త్రాల కోసం(Master Poems in English-11)
27. ఒక మధుశాల (Master Poems in English-12)
28. క్రీస్తు అద్భుత గీతాలు (ChristuAdbhutaGeethalu)
29. క్రీస్తు నడిచిన దారిలో (The Path of Christ)
30. అలింద సంగీతం - Chamber Music - James Joyce
31. మార్మిక నావికుడు - The Mystic Mariner- Madan Gandhi
32. శతరూప - Sataroopa- A.K. Khanna
33. వాసుదేవ్ చక్రవర్తి కవిత్వం - Basudeb Chakraborti
34. జ్వాలలతో పోరాటం - Fighting the Flames- Dr. Jernail S. Anand
35. వెన్నెల అలలు - Rippling Moonbeams- Lily Swarn

**V. Translations (From Telugu to English)**

1. The Great Battle (Suprasanna) - సాంపరాయం – కోవెల సుప్రసన్నాచార్య కవిత్వం
2. The Tree of Fire (AnumandlaBhoomaiah) - అగ్నివృక్షం – భూమయ్య కవిత్వం
3. The Poems of Kuppam (Seeta Ram) - కుప్పం కవితలు – సీతారామ్ కవిత్వం
4. We Need a Language (Sudhakar) - మాకూ ఒక భాష కావాలి – తుల్లిమల్లి విల్సన్ సుధాకర్
5. The Broken Grammar (Sudhakar) - దళిత వ్యాకరణం – తుల్లిమల్లి విల్సన్ సుధాకర్
6. The Voice of Telangana (Madiraju Ranga Rao) - తెలంగాణా స్వరం – మాదిరాజు రంగారావు
7. Fire and Ice (Rama Chandramouli) - రామా చంద్రమౌళి కవిత్వం
8. This is no Streaking (Stories - K.K. Menon) - కె.కె. మీనన్ కథలు
9. The Pool of Blood (Naveen) - రక్త కాసారం – అంపశయ్య నవీన్ నవల
10. The Enraged Voice- Ravi Maruth - ఉద్రిక్త స్వరం – రవి మారుత్ కవిత్వం
11. To Whomsoever it may concern -Prasen - ఎవరికీ వర్తిస్తే వారికి – ప్రసేన్ కవిత్వం
12. Bouquet of Telugu Songs and Poems - ప్రసిద్ధ తెలుగు పద్యాలు, పాటలు

**VI. Miscellaneous- English)**

1. Potana's Bhagavatam
2. Soundarya Lahari - Sankaracharya's Soundarya Lahari
3. Modern Bhagavadgita
4. The Songs of Annamayya
5. In Search of Truth (Novel)
6. How to be happy (Philosophy)

**VII. Books translated into Multiple Languages**

1. The Casket of Vermilion- English - Dr. Lanka Siva Rama Prasad
   i. The Casket of Vermilion -Telugu - Dr. Lanka Siva Rama Prasad
   ii. The Casket of Vermilion -Telugu - పాతూరి రఘురామయ్య, సుప్రసన్నాచార్య
   iii. The Casket of Vermilion - Urdu- JawaidNaseem
   iv. The Casket of Vermilion - Punjabi- Prof. Joginder Singh Jogi
   v. The Casket of Vermilion - Malayalam - Sarala Ram Kamal
   vi. The Casket of Vermilion- Marathi- Narayana Mudgalkar, Neelima Mudgalkar
   vii. The Casket of Vermilion - German - Sabine Stiglmayr, Aprilia Zank
   viii. The Casket of Vermilion - Polish - Alicja Kubreska
   ix. The Casket of Vermilion - Philippines- Eden.S. Trinidad
   x. The Casket of Vermilion - Chinese- Tian yu
   xi. OchrowaSzkatutka - Polish - Alicja Kubreska
2. Trident- English, Telugu, Italian, Urdu
3. The Legend of Lady Yang Guifei- English, Telugu, Malayalam, Mandarin

**He won many awards nationally and internationally-**
**He is the recipient of**

1. T.S. Eliot award- 2017,
2. Global poet Award - CANADA-WIN - 2017,
3. Life time achievement Award - Ghana- 2017,
4. Kibatek medal -Turkey - 2017
5. Rauel international Award - 2017
6. Poet Laureate Award - Delhi - 2017
7. SahitiRajahamsa award - Vizag - 2017
8. Poet Laureate-Kazakhstan - 2017
9. Pentasi-B Life Time Achievement Award-2017
10. Naji Naaman Poet Laureate Award - Lebanon -2018
11. Poet Laureate Award - China - 2019
12. Sophy Chen - Award - China - 2019
13. Master of Metaphor and Trans Creative Surgery- 2019 and many more….

He was the host, sponsor of World poetree Festival- 2017 under the banner of Pentasi-B India World Poetry Festival. Attended many International Poetry Festivals in India and abroad- China, Morocco, Ghana, Singapore, Australia, Greece, Poland, Italy, and Philippines as guest of honor.

More than hundred books are available in his free website-

**www.anuvaadham.com**

**www.prosetry.in**